
సోమవారం 5, మే 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**భగీరథుని ఆశయాలే ఆదర్శం**
- ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు
- గాజువాకలో ఘనంగా రాష్ట్రస్థాయి జయంతి వేడుకలు
- భగీరథుని విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సవిత, పల్లా

5

### సృజనాత్మక.. డిజిటల్ పరిశ్రమలకు
## ప్రపంచ గమ్యస్థానంగా ఏపీ

- ప్రజా రాజధాని అమరావతిలో క్రియేటర్ ల్యాండ్
- క్రియేటివ్ ల్యాండ్ ఏసియాతో చారిత్రక ఒప్పందం
- భారీగా విదేశీ పెట్టుబడులు, పెద్దఎత్తున అభివృద్ధి
- 25 వేలు ఉద్యోగాల కల్పన లక్ష్యం
- ఎక్స్‌లో సీఎం చంద్రబాబు సంతోషం

*అమరావతి (చైతన్యరథం): భారతదేశపు తొలి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను ప్రజా రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసేందుకు క్రియేటివ్ ల్యాండ్ ఏసియా సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ శుభపరిణామాన్ని ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని 'ఎక్స్' వేదికగా ఆయన పేర్కొన్నారు. 25,000 ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ రూపొందిందని వివరించారు. విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షించడానికి, పెద్దఎత్తున అభివృద్ధికి ఈ ఒప్పందం దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో స్థానికుల ప్రతిభను ప్రపంచానికి అందించే శక్తిమంతమైన సాధనంగా ఈ ఒప్పందాన్ని ఆయన అభివర్ణించారు.*

*ఈ ప్రపంచస్థాయి సృజనాత్మక టౌన్‌షిప్ సినిమాలు, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, కథల తయారీతో పాటు ఏఐ ఆధారిత కంటెంట్‌కు కేంద్రంగా ఉంటుందని వెల్లడించారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ప్రపంచ భాగస్వామ్యాలతో మన యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్ ల్యాండ్ అకాడమీ వేదిక కానుందని తెలిపారు. సృజనాత్మక, డిజిటల్ పరిశ్రమలకు ప్రపంచ గమ్యస్థానంగా ఇది మారుతుందన్నారు.*

*ఎంటర్‌టెయిన్‌మెంట్ సిటీ ఆయిన క్రియేటర్ ల్యాండ్‌లో థీమ్ పార్క్‌లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటు చేయనున్నారు. యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటివ్ ల్యాండ్ అకాడమీ ద్వారా ఆర్టిఫిషియల్ ఆధారిత వర్చువల్ స్టూడియో కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తారు. ఏఐ, ఆర్ అండ్ డీ, వీఎఫ్ఎక్స్, గేమింగ్, వినోదం, టెక్, పర్యాటక రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను క్రియేటివ్ ల్యాండ్ సృష్టిస్తుంది. క్రియేటర్ ల్యాండ్ ఏర్పాటు తర్వాత ప్రపంచ స్థాయి ప్రొడక్షన్ హబ్ ద్వారా వినోదంతో పాటు ఆర్థిక వ్యవస్థకు ఊపు వస్తుంది. పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుంది. ఎంవోయూ ప్రకారం క్రియేటిర్ ల్యాండ్ ఐదారేళ్లలో రూ.8 వేల నుంచి రూ.10 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తుందని అంచనా.*

### రాష్ట్ర కమిటీ మినహా..
# పార్టీలో అన్ని కమిటీలు 18 లోగా పూర్తి

- కడపలో 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు మహానాడు
- మహానాడు తరువాత రాష్ట్ర కమిటీ
- మిగిలిన నామినేటెడ్ పదవులు త్వరలోనే భర్తీ
- ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- వైసీపీ చౌకబారు విమర్శలను గట్టిగా తిప్పికొట్టాలి
- రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమం విజయవంతంలో కార్యకర్తల కృషి అభినందనీయం
- టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ కార్యవర్గంతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

2



## గంగను భువికి తెచ్చిన మహనీయుడు

**- భగీరథ మహర్షి జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళులు**



అమరావతి (చైతన్యరథం): భగీరథ మహర్షి జయంతి సందర్భంగా సగర కులస్థులకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉండవల్లి నివాసంలో ఆదివారం భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకు ముందు శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందన్నారు. గంగను భువికి తెచ్చిన ఆ మహనీయుడిని స్మరించడం, పూజించడం మనందరి కర్తవ్యం అని ఉద్బోధించారు. ఏదైనా సాధించాలనే పట్టుదలకు భగీరథ ప్రయత్నం ఒక స్ఫూర్తి అన్నారు.

## భగీరథ మహర్షి స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**- మంత్రి నారా లోకేష్ నివాళి**



అమరావతి (చైతన్యరథం): గంగను భువిపైకి తెచ్చిన భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. భగీరథ మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. జలం ఉన్నచోటే సంస్కృతి, నాగరికతల వికాసం జరుగుతుంది. ప్రజల శ్రేయస్సుకోసం గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహర్షి భగీరథుని త్యాగం, దృఢనిశ్చయం మన భారతీయ సంప్రదాయానికి గొప్ప ముద్ర వేసాయి. ఆయన స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం సాగునీటి రంగాన్ని ప్రాధాన్యతగా తీసుకుంది. పోలవరం ప్రాజెక్టును సాకారం చేసి భగీరథుని కలను నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నాం. శ్రీభగీరథ మహర్షి జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించడం మన సంస్కృతిపై గౌరవానికి నిదర్శనమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## శ్రీమహంకాళీ అమ్మవారికి మంత్రి లోకేష్ సారె సమర్పణ



- దేవస్థానం పునఃప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి
- ఘనస్వాగతం పలికిన ఆలయ అధికారులు, స్థానిక నాయకులు
- ఆలయంలో మంత్రి లోకేష్ ప్రత్యేక పూజలు
- ప్రత్యేక ఆశీర్వచనాలు అందించిన అర్చకులు

3



**అభివృద్ధిలో ఆదర్శం ఎమ్మెల్యే కోటంరెడ్డి**
- మంత్రి లోకేష్ అభినందనలు

5

**మంగళగిరిలో శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి లోకేష్**

4


# రాజధాని పునః ప్రారంభ సభపై సాక్షి విద్వేష దాడి

- అన్ని పార్టీలు ఆమోదించిన అమరావతిపై జగన్ ముఠా ఒక్కటే ఎందుకు దాడి?
- మితిమీరిన దుర్యోధనుని అసూయతోనే కదా కురువంశం కూలిపోయింది
- ప్రభుత్వానికి మిగిలే భూములపై వచ్చే రూ.2 లక్షల కోట్ల ఆదాయంలో కొంత భాగంతోనే అమరావతి నిర్మాణం
- పొరుగు రాష్ట్రాలకు దీటైన రాజధాని లేకుండా అభివృద్ధి ఎలా సాధ్యం?
- దేశమంతా గుర్తించేలా ఆంధ్రుల రాజధాని ఉండకూడదా?
- అమరావతిపై విద్వేష ప్రచార దాడి రాష్ట్ర ద్రోహమే
- మూడు ముక్కలాటతో తమ దోపిడీపై దృష్టి మళ్లించే కుట్ర చేస్తున్న జగన్ ముఠా
- రూ. 7 లక్షల కోట్ల పెట్టుబడుల్లో అధిక భాగం రాయలసీమ, ఉత్తరాంధ్రలకు కేటాయించిన కూటమి ప్రభుత్వం
- దారి మళ్లించకుండా కేంద్ర నిధులు స్థానిక సంస్థలకు విడుదల చేసిన కూటమి ప్రభుత్వం
- సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమానికే
- పీ4 ద్వారా ప్రతి కుటుంబ అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రన్న ప్రభుత్వం
- పోలవరం- నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు సాగునీరు సరఫరా
- 175 నియోజకవర్గాలకు 175 పారిశ్రామిక పార్కులు మంజూరు
- ఒకే రాజధాని- అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ సంకల్పం
- అవినీతి విష పుత్రిక సాక్షి ఉద్యోగి కుతంత్రం-20

2

## రాష్ట్ర కమిటీ మినహా..

# పార్టీలో అన్ని కమిటీలు 18 లోగా పూర్తి



- కడపలో 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు మహానాడు
- మహానాడు తరువాత రాష్ట్ర కమిటీ
- మిగిలిన నామినేటెడ్ పదవులు త్వరలోనే భర్తీ
- ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- వైసీపీ చౌకబారు విమర్శలను గట్టిగా తిప్పికొట్టాలి
- రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమం విజయవంతంలో కార్యకర్తల కృషి అభినందనీయం
- టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ కార్యవర్గంతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమం చాలా బాగా జరిగిందంటూ సభ విజయవంతానికి కృషి చేసిన కార్యకర్తలు, నేతలందరికీ టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రధాని నరేంద్రమోదీ గత పర్యటనలన్నింటినీ మరిపించేలా తాజా సభ జరిగిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. టీడీపీ సంస్థాగత ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర కమిటీ మినహా పార్టీలో అన్ని కమిటీలనూ ఈ నెల 18 లోగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ కార్యవర్గంతో ఆదివారం సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని పనుల పున:ప్రారంభం కార్యక్రమంతో దేశం, ప్రపంచం దృష్టి అమరావతిపై మళ్లిందన్నారు. ప్రజలు ఇంటి నుంచి బయలుదేరినప్పటి నుంచి సభకు వచ్చి వెళ్లేదాకా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. అమరావతి ఆవశ్యకతను తెలియజేసేందుకు, పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రధాని చేతుల మీదుగా పున:ప్రారంభం చేశాం. వికసిత్ భారత్ 2047కు అమరావతి బలమైన పునాదిగా మారుతుందని ప్రధాని అన్నారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం ఇక ఇబ్బందులు లేకుండా ముందుకెళ్తుంది. 5 కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవానికి అమరావతి ప్రతీక. యువతకు అవకాశాలు, ఉద్యోగాలు కల్పించే విశ్వనగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

### రాష్ట్రాన్ని గాడిన పెట్టాం

ఎన్నికల సమయంలో రాష్ట్రాన్ని పున:నిర్మాణం చేస్తామని ప్రధాని మోదీ, నేను, పవన్ కళ్యాణ్ చెప్పాం. చెప్పినట్లుగానే అధికారంలోకి వచ్చాక గతి తప్పిన రాష్ట్రాన్ని గాడినపెట్టాం. పోలవరానికి నిధులు రాబట్టి 2027 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పని చేస్తున్నాం. మూతబడే స్థితిలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు ఊపిరిపోసి రూ.11,400 కోట్లు కేంద్రం నిధులు కేటాయించేలా చేసుకున్నాం. ఉత్తరాంధ్ర వాసుల కల అయిన రైల్వేజోన్ సాధించాం. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నాం. బీపీసీఎల్, ఆర్సెలార్ మిట్టల్, సీమలో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్స్, ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసుకుంటున్నాం. లేపాక్షి-కొప్పర్తి కారిడార్ తీసుకొస్తాం. ఇటీవల 11 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించాం. త్వరలో అన్ని నియోజకవర్గాల్లో ఈ పార్కులు ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ప్రజల్లోకి తీసుకెళ్లండి

ప్రతినెలా 1వ తేదీనే పేదలకు పింఛను ఇస్తున్నాం. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాం. దీపం 2 కింద కోటి మందికిపైగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో పథకంలో భాగంగా కుటుంబానికి రూ.20 వేలు ఇచ్చాం. ఈ నెలలోనే అన్నదాత పథకాన్ని ప్రారంభిస్తాం. పాఠశాలల ప్రారంభానికి ముందే తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలకు రూ.15 వేలు అందిస్తాం. సూపర్-6 హామీలు అమలు చేయడంతో పాటు ఆర్థిక, ఆర్థికేతర అంశాలను పరిష్కరిస్తున్నాం. కూటమి అధికారంలోకి వచ్చి జూన్ 12 నాటికి ఏడాది పూర్తవుతుంది. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### వైసీపీ విమర్శలను తిప్పికొట్టండి

నామినేటెడ్ పోస్టులకు సంబంధించి అధికశాతం కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, కోపరేటివ్, ఏఎంసీ ఛైర్మన్‌ల పదవులను భర్తీ చేశాం. మిగిలినవి కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. సామాజిక న్యాయం పాటించి పదవులకు ఎంపిక చేస్తున్నాం. పార్టీ సంస్థాగత ఎన్నికలు కూడా నిర్వహించుకుంటున్నాం. రాష్ట్ర కమిటీలు మినహా అన్ని కమిటీలు మే 18 నాటికి పూర్తి చేయాలి. ఈ సారి మహానాడును కడపలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించుకుంటున్నాం. మహానాడు తర్వాత రాష్ట్ర కమిటీ పూర్తి చేస్తాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీ సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వం తీసుకున్న వారికి కార్డులు కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేయాలి. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. కార్యకర్తల, ప్రజల అభిప్రాయాల మేరకు నాయకులు పని చేయాలి. గుజరాత్ మోడల్ ఏపీలోనూ అమలవ్వాలి. సుస్థిర ప్రభుత్వం ఉండటంతో గుజరాత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేపట్టినా వైసీపీ చౌకబారు విమర్శలు చేస్తోంది..వాటిని గట్టిగా తిప్పికొట్టండి. ప్రభుత్వానికి ఇచ్చినంత ప్రాధాన్యతే పార్టీకి కూడా ఇస్తున్నా. ఏడాది పాలనలోనే స్పష్టమైన మార్పులు చూపించి ప్రజలకు నమ్మకాన్ని కలిగించామని సీఎం చంద్రబాబు అన్నారు.

# రాజధాని పునః ప్రారంభ సభపై సాక్షి విద్వేష దాడి

- అన్ని పార్టీలు ఆమోదించిన అమరావతిపై జగన్ ముఠా ఒక్కటే ఎందుకు దాడి?
- మితిమీరిన దుర్యోధనుని అసూయతోనే కదా కురువంశం కూలిపోయింది
- ప్రభుత్వానికి మిగిలే భూములపై వచ్చే రూ.2 లక్షల కోట్ల ఆదాయంలో కొంత భాగంతోనే అమరావతి నిర్మాణం
- పొరుగు రాష్ట్రాలకు దీటైన రాజధాని లేకుండా అభివృద్ధి ఎలా సాధ్యం?
- దేశమంతా గుర్తించేలా ఆంధ్రుల రాజధాని ఉండకూడదా?
- అమరావతిపై విద్వేష ప్రచార దాడి రాష్ట్ర ద్రోహమే
- మూడు ముక్కలాటతో తమ దోపిడీపై దృష్టి మళ్లించే కుట్ర చేస్తున్న జగన్ ముఠా
- రూ. 7 లక్షల కోట్ల పెట్టుబడుల్లో అధిక భాగం రాయలసీమ, ఉత్తరాంధ్రలకు కేటాయించిన కూటమి ప్రభుత్వం
- దారి మళ్లించకుండా కేంద్ర నిధులు స్థానిక సంస్థలకు విడుదల చేసిన కూటమి ప్రభుత్వం
- సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమానికే
- పీ4 ద్వారా ప్రతి కుటుంబ అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రన్న ప్రభుత్వం
- పోలవరం- నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు సాగునీరు సరఫరా
- 175 నియోజకవర్గాలకు 175 పారిశ్రామిక పార్కులు మంజూరు
- ఒకే రాజధాని- అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ సంకల్పం
- అవినీతి విష పుత్రిక సాక్షి ఉద్యోగి కుతంత్రం-20

"వేదనలో రాజ్యం... వేడుకలో రాజధాని" అనే క్యాప్షన్‌తో వర్ధెల్లి మురళి 04.05.2025వ తేదిన సాక్షి పత్రికలో వాస్తవాన్ని తలకిందులు చేసి మరో రివర్స్ వ్యాసం రాశారు. ప్రజా రాజధాని అమరావతి పున ప్రారంభ సభకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది మంది హాజరై ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్న సభను జయప్రదం చేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు అమరావతి పున నిర్మాణాన్ని స్వాగతించాయి. జగన్ కూడా అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలకు తగ్గకుండా రాజధానిని నిర్మించాలని శాసన సభలో మాట్లాడింది రికార్డులో ఉంది. నేడు మాట తప్పి, మడమ తిప్పి జగన్ ముఠా అమరావతిపై అబద్ధాలతో విద్వేష ప్రచార దాడి చేస్తున్నారు. "వేదనలో రాజ్యం-వేడుకలో రాజధాని" అంటూ వాస్తవాన్ని తలకిందులు చేస్తూ అసూయ వెళ్ళగక్కుతున్నారు

### చలం చెప్పిన చందంగా జగన్ :

'కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ – ప్రపంచపు బాధంతా శ్రీశ్రీ బాధ' అన్న చలం సూక్తి జగన్ ముఠాకు కూడా సరిపోతుంది. జగన్ దోపిడీ ముఠా ప్రస్తుత బాధల్ని రాష్ట్ర బాధగా రుద్దే కపట ప్రచారం చేస్తున్నారు. జగన్ పాలనలో తమ ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కోల్పోయి వేదనకు గురైన రాష్ట్ర ప్రజలందరూ నేడు సంతోషంగా ఉన్నారు. స్వేచ్ఛ అనుభవిస్తున్నారు. మితిమీరి దోపిడీ చేసిన జగన్ ముఠా మాత్రమే వేదనలో ఉంది. రాష్ట్ర ప్రజల వేడుక కోసం, పొరుగు రాష్ట్రాల రాజధానుల కు దీటైన రాజధాని నిర్మాణం కోసం, దేశమంతా గుర్తించేలా ఆంధ్రుల రాజధాని నిర్మాణం కోసం.. చంద్రబాబు తన ప్రతిష్టను, కఠోర కష్టాన్ని ధారబోస్తున్నారు.

### దుర్యోధనుని మితిమీరిన అసూయతోనే కురువంశం నాశనం

ఫ్యాక్షనిస్టు కాకుండా ప్రజా నాయకుడైతే అన్ని ప్రాంతాలను, అన్ని వర్గాల్ని అభిమానించాలి. విద్వేషం, అసూయ లాంటి వినాశకర లక్షణాలకు దూరంగా ఉండాలి. అన్ని పార్టీలు ఆమోదించిన అమరావతిపై జగన్ ముఠా ఎందుకు దాడి చేస్తున్నది? అసెంబ్లీ సాక్షిగా, ఏకైక రాజధానిగా అమరావతిని సమర్థించిన జగన్ ఎందుకు మాట తప్పి, మడమ తిప్పారు? అమరావతిపై అబద్ధాల దాడి, విద్వేష దాడి ఎందుకు చేస్తున్నారు? ఇది ప్రజానాయకత్వ లక్షణానికి విరుద్ధం కాదా? అందరిదీ ఒకదారి అయితే ఉలిపి కట్టెది మరోదారి అన్న విధంగా లేదా? జగన్ ఐదేళ్ల పాలనలో మితిమీరి దోపిడీ చేశారు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశారు. మద్యం ధరలు పెంచి లక్ష కోట్ల కుంభకోణం చేశారు. ఇలా నేరాలు చేసిన వారిపై కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తున్నది కూటమి ప్రభుత్వం. ఈ దోపిడీ పైనుండి ప్రజల దృష్టి మళ్లించడానికి కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్నది జగన్ ముఠా. తమ కంట్లో ఉన్న దూలాలని కప్పేట్టుకునేందుకు ఎదుటివారి కంట్లో లేని నలుసులు వెతికే కుతంత్రం చేస్తున్నది. ఇందులో భాగమే అమరావతిపై విద్వేష ప్రచారం. నేటి ధరలకు అనుగుణంగా అంచనాలు సవరించడం ప్రతి ప్రభుత్వం చేస్తున్నదే. జగన్ కూడా అంచనాలు రెట్టింపు చేసిన పనులు ఎన్నో ఉన్నాయి. రుషికొండ నిర్మాణాల కు చదరపు అడుగుకు రూ.20 వేలకు పైగా జగన్ ప్రభుత్వం ఖర్చు ఎందుకు చేసింది? అమరావతిలో దానిలో సగం కన్నా తక్కువ ఖర్చుతో చేసే నిర్మాణాలపై చేసే ప్రచారం పచ్చి అబద్ధం మాత్రమే.

### ఒకే రాజధాని- అభివృద్ధి వికేంద్రీకరణ

పెట్టుబడుల ఆకర్షణకు, ఉద్యోగాల కల్పనకు పొరుగు రాష్ట్రాల రాజధానులకు దీటైన అమరావతి నిర్మాణం అవసరమని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. అమరావతి నిర్మాణంతోపాటు ఆకర్షించిన ఏడు లక్షల కోట్ల పెట్టుబడులతో అధిక భాగం రాయలసీమ, ఉత్తరాంధ్రలలో పరిశ్రమలు నిర్మించబోతున్నారు. 175 నియోజకవర్గాలకు 175 పారిశ్రామిక పార్కులను మంజూరు చేస్తున్నారు. పోలవరం- నదుల అనుసంధానంతో రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే కృషి జరుగుతోంది. జగన్ పాలనలో స్థానిక సంస్థలకు కేంద్రం విడుదల చేసిన వేల కోట్లు దారి మళ్లించి వికేంద్రీకరణ పై గొడ్డలి వేటు వేశారు. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించి సామాజిక న్యాయం గొంతు కోశారు. నేడు చంద్రబాబు ప్రభుత్వం కేంద్రం విడుదల చేసిన నిధులు.. పంచాయితీలు, మున్సిపాలిటీలకు ఇచ్చి నిజమైన వికేంద్రీకరణ స్ఫూర్తి చాటింది. అలాగే సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల స్వయం ఉపాధి పథకాలకు ఇచ్చి సామాజిక న్యాయం నిలబెట్టింది. అలాగే 88 లక్షల మంది సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలకు రుణ సౌకర్యం పెంపునకు బ్యాంకర్లతో ప్రభుత్వం మాట్లాడింది. వీటితోపాటు ప్రతి కుటుంబ అభివృద్ధికి పీ 4 పథకం ప్రవేశపెట్టింది. ఇలా దేశం గుర్తించే రాజధాని నిర్మాణంతో పాటు మూడు ప్రాంతాల అభివృద్ధి, 175 నియోజకవర్గాల అభివృద్ధి, ప్రతి పంచాయతీ, ప్రతి మునిసిపాలిటీ అభివృద్ధితో పాటు, ప్రతి కుటుంబ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ వాస్తవానికి విరుద్ధంగా జగన్ ముఠా రాజధాని ఒక్కటే అభివృద్ధి చేస్తున్నదని ప్రచారం చేస్తూ విద్వేషం రెచ్చగొట్టే కుట్రలు చేస్తోంది. విద్వేష ప్రచారాన్ని తిప్పి కొడితేనే ప్రతి పౌరుని ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు వైకాపా మాఫియా నుండి రక్షణ కలుగుతుంది.

### జగన్ పాలనలోనే రైతుల ఆత్మహత్యలు ఎక్కువ

2019-24 మధ్య జగన్ ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 1300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అంటే జగన్ పాలనలో ఏడాదికి సరాసరి 260 మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయి. 2024 జూన్ నుండి 2025 మార్చి 25 మధ్య తొమ్మిది నెలల చంద్రబాబు పాలనలో రైతు ఆత్మహత్యలు 39 మాత్రమే. దీన్ని బట్టి జగన్ రైతును దగా చేయగా.. చంద్రబాబుది రైతు అనుకూల పాలన అని స్పష్టమవుతోంది. 2023-24లో జగన్ పాలనలో రబీ, ఖరీఫ్ లో 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ చేసి రూ.1674 కోట్లు బకాయి పెట్టారు. ధాన్యం కొన్న మూడు నెలలకు గానీ నగదు చెల్లించలేదు. ఈ ఏడాది చంద్రబాబు పాలనలో ఖరీఫ్, రబీలో ఇప్పటికే 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ చేసి 24 గంటల్లోనే నగదు రైతుల ఖాతాలలో జమ చేశారు. జగన్ రైతులకు పెట్టిన బకాయిలు రూ.1674 కోట్లు కూడా కూటమి ప్రభుత్వం చెల్లించింది. ఈ వాస్తవాలను బట్టి చూస్తే రైతులపై జగన్ ముఠావి మొసలి కన్నీరు అని స్పష్టం అవుతోంది.



గురజాల మాల్యాద్రి
ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

చైతన్యరథం

# శ్రీమహంకాళీ అమ్మవారికి మంత్రి లోకేష్ సారె సమర్పణ

- దేవస్థానం పున:ప్రతిష్ఠ మహెూత్సవంలో పాల్గొన్న మంత్రి
- ఘనస్వాగతం పలికిన ఆలయ అధికారులు, స్థానిక నాయకులు
- ఆలయంలో మంత్రి లోకేష్ ప్రత్యేక పూజలు
- ప్రత్యేక ఆశీర్వచనాలు అందించిన అర్చకులు

దుగ్గిరాల (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం కంఠంరాజ కొండూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీమహంకాళీ అమ్మవారి దేవస్థానం పున:ప్రతిష్ట మహెూత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు అధికారులు, స్థానిక నాయకులు మంగళవాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ పున:ప్రతిష్టను పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక సారె, పసుపు, కుంకుమ, గాజులు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ఆలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉపాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి లోకేష్ రావటంతో స్థానిక ప్రజానీకం పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షురాలు కేసమనేని అనిత, తదితరులు పాల్గొన్నారు.

**బకింగ్‌హాం కాలువ పరిశీలన**

శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానం పున:ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాన్ని ముగించుకుని మంగళగిరికి పయనమైన మంత్రి లోకేష్ మార్గమధ్యలో కాజ–చినవడ్లపూడి మధ్యలో గల బకింగ్‌హాం కాలువను పరిశీలించారు. కాలువలో పెద్దఎత్తున గుర్రపు డెక్క పూడుకుపోవడాన్ని గమనించారు. వర్షాకాలంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా గుర్రపు డెక్కను తొలగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.






























# మంగళగిరిలో శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): సగర భగీరథ సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి గౌతమ్ బుద్ధా రోడ్డులో ఆదివారం నిర్వహించిన శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ భగీరథ మహర్షి విగ్రహాన్ని సందర్శించి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా జై భగీరథ అంటూ స్థానికులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.













# అభివృద్ధిలో ఆదర్శం ఎమ్మెల్యే కోటంరెడ్డి

**- మంత్రి లోకేష్ అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చిన స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన బృందానికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.41 కోట్లతో 339 అభివృద్ధి పనులు కేవలం 60 రోజుల్లోనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడం ఒక రికార్డ్ అని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే నెల్లూరు రూరల్ అభివృద్ధికి రూ.231 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారన్నారు. నమ్మి ఓటేసిన ప్రజల కోసం నిరంతరం క్షేత్ర స్థాయిలో పనిచేస్తూ అభివృద్ధి ఫలాలు అందజేస్తున్న కోటంరెడ్డి కృషి అందరికీ ఆదర్శమన్నారు.

# భగీరథుని ఆశయాలే ఆదర్శం

- **ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు**
- **భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో మంత్రి సవిత, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ఉద్ఘాటన**
- **గాజువాకలో ఘనంగా రాష్ట్రస్థాయి జయంతి వేడుకలు**
- **భగీరథుని విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి, పల్లా**



గాజువాక (చైతన్యరథం): భగీరథుని ఆశయాలే ఆదర్శంగా కూటమి ప్రభుత్వం అడుగులు వస్తోందని బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఆదివారం విశాఖపట్నం జిల్లా గాజువాకలోని దుర్గనగర్ (71వ వార్డు)లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావుతో కలిసి భగీరథ మహర్షి విగ్రహాన్ని మంత్రి సవిత ఆవిష్కరించారు. భగీరథుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జరిగిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ ఇక్ష్వాకు వంశీయుడైన భగీరథ మహర్షి కఠోర తపస్సుతో గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహనీయుడని కొనియాడారు. సగర కులస్థుడిగా జన్మించి, సమాజం కోసం భగీరథ మహర్షి చేసిన సేవలు ప్రతి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిబద్ధంగా పని చేస్తోందన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ భగీరథ మహర్షి జయంతిని రాష్ట్రస్థాయిలో నిర్వహించుకోవడం గాజువాక ప్రజలకు గర్వకారణం అన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మొదటిసారిగా అధికారికంగా నిర్వహించిన వేడుకల్లో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. బీసీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. బీసీలకు అభివృద్ధి, గౌరవం రెండింటినీ అందించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

**"సగర"గా గుర్తింపునకు పల్లా కృషి**

సగరులు, ఉప్పర్లు వర్గాలకు "సగర"గా అధికారిక గుర్తింపు ఇవ్వాలన్న డిమాండ్‌ను ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లిన పల్లా శ్రీనివాసరావు.. బీసీ శాఖ మంత్రిని ప్రత్యేకంగా కలుసుకుని జీవోలో మార్పు సాధించారు. దీని ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వర్గాలకు న్యాయం జరిగిందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం మేయర్ పీలా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, బీసీ కార్పొరేషన్ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ డా. మల్లికార్జున రావు, కూటమి నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# భగీరథ మహర్షి పట్టుదల అందరికీ స్ఫూర్తి

**- జయంతి వేడుకల్లో మంత్రి ఫరూక్**




నంద్యాల (చైతన్యరథం): భగీరథ మహర్షి స్ఫూర్తితో సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నంద్యాలలోని జిల్లా బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో నిర్వహించిన శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకల్లో మంత్రి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భగీరథుడు వారి పూర్వ పితామహులకు స్వర్గప్రాప్తి కల్పించేందుకు పట్టుదలతో దివి నుండి గంగను భువికి దిగివచ్చేలా చేశారని, ఆ మహప్రయత్నం చేసి గంగా జలాలను భూమిపై తెచ్చిన ఆ మహానీయుడిని స్మరించడం మనందరి బాధ్యత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఆర్.ఓబులేసు, నంద్యాల జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పరి సురేష్ కుమార్, సగర సంఘం నాయకులు టీవై శివయ్య, బాల రాజు, బాలాజీ, చిన్నయ్య, ఇతర సంఘ నాయకులు, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సినీరంగంలో దాసరి ఖ్యాతి అజరామరం

**మంత్రి నిమ్మల రామానాయుడి నివాళి - పాలకొల్లులో ఘనంగా దాసరి జయంతి వేడుకలు**



పాలకొల్లు (చైతన్యరథం): దర్శకరత్న, స్వర్గీయ దాసరి నారాయణరావు జయంతి వేడుకలు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కెనాల్ రోడ్‌లో దాసరి నారాయణరావు కాంస్య విగ్రహానికి మంత్రి నిమ్మల రామానాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ చలనచిత్ర రంగంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా దాసరి ఖ్యాతి విస్తరించిందన్నారు. సినీ రంగంలో దర్శకుడిగా, రచయితగా, నిర్మాతగా దాసరి స్థానం ఎవరూ భర్తీ చేయలేనిదన్నారు. ఆయన తీసిన సినిమాలు మంచి సందేశంతో పాటు సమాజాన్ని చైతన్యపరిచాయని తెలిపారు. దాసరి గొప్పదనం గురించి భవిష్యత్ తరాలకు సైతం తెలిసేలా తన వంతు కృషి చేస్తానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి అభిమానులు వంగా నరసింహారావు, యర్రంశెట్టి వెంకటరత్నం, పెచ్చెట్టి బాబు, జీవి, కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, జక్కంపూడి కుమార్, కొల్లికొండ ప్రసాద్, తాళబత్తుల వెంకటేశ్వరరావు, పి. నాగలింగేశ్వరరావు, గుడాల హరిబాబు, ఎంఎన్‌వి సాంబశివరావు, చుండూరి శ్రీరంగ నాయుడు, చినిమిల్లి గణపతి రావు, కానూరు ప్రభాకర్, వీరా పోతన, అందే కోటి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా భగీరథ జయంతి



అమరావతి (చైతన్యరథం): భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఆదివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాల యంలో ఘనంగా జరిగాయి. గంగను నేలపైకి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసిన నేతలు ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, రాష్ట్ర సగర సాధికార సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జల గణేష్, ఎన్టీఆర్ జిల్లా సగర సాధికార కన్వీనర్ గుర్రం సుబ్బారావు, కృష్ణాజిల్లా సగర్ సాధికార కన్వీనర్ తాడిశెట్టి వీరస్వామి, సగర సాధికార రాష్ట్ర కమిటీ మెంబర్ నక్క వెంకట్, సెంట్రల్ నియోజకవర్గ సగర సాధికార నెంబర్ నంద్యాల నరసింహ, జంపన చైతన్య, చలపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం భగీరథ మహర్షి

**- నివాళులర్పించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**



బనగానపల్లె (చైతన్యరథం): సగరుల కుల దైవం, శ్రీభగీరథ మహర్షి జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అధికార కార్యక్రమంగా నిర్వహించు కోవడం ఎంతో సంతోషదాయకమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలియజేశారు. బనగానపల్లె పట్టణం బస్టాండ్ దగ్గర ఉన్న భగీరథ మహర్షి విగ్రహానికి సగర కులస్థులతో కలిసి ఆదివారం మంత్రి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గంగను భువికి తెచ్చిన ఆ మహర్షిని పూజించుకోవడం మనందరి కర్తవ్యంగా భావించాలన్నారు. ఏదైనా సాధించాలనే పట్టుదల భగీరథ మహర్షిని చూసే వచ్చిందని.. అందుకే మన పెద్దలు ఏదైనా ప్రయత్నం చేసినప్పుడు భగీరథ ప్రయత్నంలా ఉండాలని చెప్పేవారని తెలిపారు.. నేటి తరం యువతకు భగీరథుడు ఆదర్శప్రాయుడని తెలియజేశారు.

చైతన్యరథం

# రైతులకు అవసరమైన సూచనలు ఇవ్వండి

**- వర్షాల నేపథ్యంలో అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడి ఆదేశం**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అకాల వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. రైతులకు అవసరమైన సూచనలు ఇచ్చి, పంటలు నష్టపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయా శాఖల అధికారులతో ఫోన్‌లో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడా రు. ముఖ్యంగా ఈదురుగాలులు వీస్తున్నందున మామిడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

వాతావరణ శాఖ అధికారులు సూచనల మేరకు శ్రీకాకుళం జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి పలు సూచనలు జారీ చేశారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఇప్పటికే వాతావరణ శాఖ వర్ష పరిస్థితులపై సమాచారాన్ని విడుదల చేసిందని తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, గాలులు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనలు చేసిందన్నారు. భారీ వర్షాల కారణంగా ఆకస్మికంగా వరదలు సంభవించే ప్రదేశాలను గుర్తించి అక్కడి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. రహదారులు, కల్వర్టు పైనుండి నీరు పారే చోట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పాటించాలని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. ప్రధానంగా, విద్యుత్, రెవెన్యూ, శాఖ అధికారులతో పాటు ఇతర శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

- **తాగునీరు, విద్యుత్ సరఫరా సమస్యలు లేకుండా చూడాలి**
- **కలెక్టర్లు, ఎస్పీలకు హోంమంత్రి అనిత ఆదేశం**
- **రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్‌తో హోం మంత్రి అనిత ఫోన్లో మాట్లాడారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను అనిత ఆదేశించారు. అవసరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాల న్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు. తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను హోం మంత్రి సవిత ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఇప్పటికే ప్రకటించారు. రెండు రోజుల పాటు రాష్ట్రంలో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలోనే ఆదివారం బాపట్ల జిల్లాలో వర్షం దంచికొట్టింది. చీరాల, వేటపాలెం, చినగంజాం, కారంచేడు మండలాల్లో భారీ శబ్దాలతో ఉరుములు, పెనుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. చినగంజాంలోని రొంపేరు కాలువ సమీపంలో పిడుగుపాటుకు గేదెలు మేపుతున్న గడ్డం బ్రహ్మయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. విజయవాడ నగరంలోనూ ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో భారీ ఈదురు గాలులతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారు. కృష్ణా జిల్లా, కంకిపాడులో ఈదులుగాలులకు పలు హోర్డింగ్‌లు, చెట్లు కూలిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లో రోడ్లపై నీరు చేరింది. పలుచోట్ల విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఉయ్యూరు– కాటూరు రోడ్డుపై చెట్టు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఈదురు గాలులతో పాటు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో రెడ్డిగూడెం, మైలవరం మండలాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. పెద్ద ఎత్తున ఈదురు గాలులు వీస్తుండటంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏలూరు జిల్లాలో భారీ గాలులతో కూడిన వర్షం పడింది. రోడ్లపై నీరు చేరడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కోనసీమ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. అమలాపురంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. ఒక్కసారిగా మబ్బులు కమ్ముకోవడంతో పగలే చీకటిగా మారిపోయిన వాతావరణం పట్టపగలు సైతం వాహనాలు లైట్లు వేసుకుని వెళుతున్న పరిస్థితి నెలకొంది. తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి చాగల్లు మండలంలో పలుచోట్ల ఉరుములతో కూడిన భారీ వర్షం పడింది. నిడదవోలు మండలంలో పలుచోట్ల ఉరుములతో కూడిన వర్షం కురిసింది.

# ప్రజలకు అందుబాటులో ఉండండి

**- వర్షాలతో ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చర్యలు తీసుకోండి**

**- అధికారులకు మంత్రి పార్థసారథి ఆదేశం**



నూజివీడు (చైతన్యరథం): అకాల వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. ఏలూరు జిల్లాలో ముఖ్యంగా నూజివీడు నియోజకవర్గంలో అకాల వర్షం కారంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా, మండల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మెడికల్, అగ్రికల్చర్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేసి నష్టనివారణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ అంతరాయం, తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు, నూజివీడు నియోజకవర్గంలో ఉద్యాన, మామిడి పంట నష్ట వివరాలపై పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. అవసరం మేరకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయలన్నారు. రహదారులపై ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులను మంత్రి పార్థసారథి ఆదేశించారు.

# విద్యకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

**- మంత్రి వాసంశెట్టి స్పష్టీకరణ**

**- రూ.4.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అదనపు తరగతుల నిర్మాణానికి శంకుస్థాపన**



రామచంద్రపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సభాష్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానమంత్రి ఉషా పథకం కింద మంజూరైన రూ. 4.10 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం సర్వరాయ షుగర్స్ (చెల్లూరు) మంజూరు చేసిన సీఎస్ఆర్ నిధులు రూ. 10 లక్షలతో ఏర్పాటు చేసిన ఫర్నిచర్‌ను మంత్రి సుభాష్‌తో పాటు, కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విద్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి ఉషా పథకం కింద రాష్ట్రంలో మొత్తం 19 కళాశాలలకు నిధులు మంజూరు చేశారని మంత్రి సుభాష్ తెలిపారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య, గ్రామీణ విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఈ నిధుల ద్వారా 13 అదనపు తరగతుల నిర్మాణం పూర్తవుతుందన్నారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలు అందించే అవకాశం కలుగుతుందన్నారు. విద్యకు సంబంధించి ఎలాంటి సహకారం అవసరమైన అందించడానికి తాను ఎప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా విద్యకు సంబంధించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణంతో విద్య బోధనకు మరింత సౌకర్యం ఏర్పడుతుందన్నారు. అదనపు తరగతులు త్వరితగతిన నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రామకృష్ణ, కూటమి పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, అక్కల రిశ్వంత్ రాయ్, నాయుడు మాస్టర్, కళాశాల సిబ్బంది, వార్డు కౌన్సిలర్, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# పద్మభూషణ్ బాలయ్యకు పౌర సన్మానం

హిందూపురం(చైతన్యరథం): నటసింహం నందమూరి బాలకృష్ణ ఇటీవల పద్మ భూషణ్ అందుకున్న సందర్భంగా పట్టణంలోని ఎంజీఎం మైదానంలో ఆదివారం పౌర సన్మానం జరిగింది. కార్యక్రమంలో బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, హిందూపురం ఎంపీ బి.కె.పార్థసారథి పాల్గొని నందమూరి బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# అధునాతన హంగులతో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు

## విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వెల్లడి

విజయనగరం, (చైతన్యరథం): పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు రాజాం పర్యటన అనంతరం స్థానిక శాసన సభ్యులు వారి క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారానికి విజయనగరం పార్లమెంటు స్థానానికి వచ్చినప్పుడు మొదటిసారిగా రాజాం నియోజకవర్గంలో సభాముఖంగా తనను టీడీపీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారన్నారు. అందుకు ఈ నియోజకవర్గం వేదికగా అభివృద్ధిలో ముందడుగు వేస్తూ అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు. కృతజ్ఞతగా విజయనగరం పార్లమెంటు నియోజకవర్గ ప్రజల భవిష్యత్తు కోసం చేయాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళికలను తెలియజేయాలని పత్రికా ముఖంగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలు ప్రతిబింబించేలా వారి సహకారంతో విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో విద్యార్థుల భవిష్యత్‌కు తోడ్పడే విధంగా విజయనగరం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎంపీలాడ్స్ నిధులతో సుమారు 40 నుంచి 50 లక్షలతో ఒకేసారి 100 మంది విద్యార్థులు ఉపయోగించుకునే విధంగా కంప్యూటర్ ల్యాబ్, రీడింగ్ రూమ్, కాంపిటేటివ్,యితర బుక్ స్టోర్ కలిగి ఉండే విధంగా మూడు రూములతో ఉన్న సొంత భవనాన్ని నిర్మించి అధునాతన హంగులతో, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇన్స్ట్రక్టర్లతో కూడిన డిజిటల్ లైబ్రరీలని నిర్మిస్తానని విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ప్రకటించారు.








## మంత్రి సవిత చొరవతో తాగునీటి సమస్యకు పరిష్కారం

పెనుకొండ, (చైతన్యరథం): రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా వేస్తున్న బోర్వెల్స్‌లో భాగంగా బోర్ వెల్స్ వేయించి మోటర్లను ఏర్పాటు చేశారు. దీనితో ఆ గ్రామ ప్రజలు సవితకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# ప్రతి ఇంటికీ మంచి నీరందిస్తా

- మంత్రి నారాయణ హామీ

నెల్లూరు, (చైతన్యరథం): వైఎస్సార్సీపీ అటకెక్కించిన అభివృద్ధి పనులన్నీ తిరిగి చేపడుతామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని అభివృద్ధి పనులకు కాల పరిమితి పెట్టుకొని పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఆదివారం సాయంత్రం మంత్రి నారాయణ నగరంలోని 9,11,53 వ డివిజన్లలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా 9 వ డివిజన్ లో రెండు పార్కులు, 11 వ డివిజన్ ఎన్ టి ఆర్ నగర్‌లో ఈ ఎల్ఎస్ఆర్‌పార్కులను చిన్నారుల కేరింతలు, ఆనందోత్సాహల మధ్య ప్రారంభించారు. అనంతరం వెంకటేశ్వరపురం లో ఎన్టీఆర్ సుజల స్రవంతి మంచినీటి ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పార్కులను అధునాతన వసతులతో ఆధునికరించి వేసవి సెలవుల్లో చిన్నారులకు అంతులేని ఆనందాన్ని సొంతం చేసామన్నారు. అల్లీపురంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న లక్షల టన్నుల చెత్తను తొలగించి ఆ ప్రాంతాన్ని సుందర పార్కుగా అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే దొంతాలి ప్రాంతంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామన్నారు. నగర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు. అభివృద్ధి చెందాలంటే పరిశ్రమల ఏర్పాటు అత్యంత ఆవశ్యకమన్నారు. తద్వారా ఆదాయం సమకూరి అన్ని సంక్షేమ కార్యక్రమాలు చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఇందుకుగాను అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ బాబు పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు విశేషమైన కృషి చేస్తున్నారన్నారు. రాబోయే సంవత్సర కాలంలో నెల్లూరులోని ప్రతి ఇంటికి సంగం బ్యారేజీ నుండి మంచినీటిని అందిస్తామన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా మూడు మదర్ ట్యాంకులు, 60 ట్యాంకులను నిర్మించామని అవసరమైతే మరో 60 ట్యాంకులను కూడా నిర్మిస్తామని పునరుద్ఘాటించారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం కేవలం రెండు రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ ను అందిస్తామన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో ఇంటి పట్టాలకు సంబంధించి భగత్ సింగ్ కాలనీ వారికి తీపి కబురు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం వారసత్వంగా ఇచ్చిన కోట్ల రూపాయల అప్పునకు వడ్డీలు కడుతూ కూడా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి నిర్మాణం రాబోయే మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, మున్సిపల్ ఇంజినీర్లు ,టీడీపీ నాయకులు పాల్గొన్నారు . ఇతర నాయకులు పాల్గొన్నారు.







# సస్యశ్యామల రాష్ట్రం కోసం చంద్రబాబు భగీరథ యత్నం

## భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురము, (చైతన్యరథం): రాష్ట్రంలో సాగు తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో జరిగిన భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, బిసి వెల్ఫేర్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ భగీరథుడు కేవలం ఉప్పర కులస్తులకు మాత్రమే దైవం కాదని ఏ పని తలపెట్టిన ఆయన పూర్తిగా నిలిచే దైవమని అన్నారు. భువి నుంచి దివికి గంగను తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ నిలిచే ఉంటుందన్నారు. లక్ష్య సాధనలో ఆయన తీరు అందరికీ ఆదర్శనీయమన్నారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్లో కష్టాల నుంచి గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం భగీరథ ప్రయత్నంలా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు. ఆ మహర్షి స్ఫూర్తితోనే రాష్ట్రంలో ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, అధికారులు, ఉప్పర, సగర సంఘం నాయకులు, టీడీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సింహాచలం మృతుల కుటుంబాలకు పరిహారం పంపిణీ

### చెక్కుల అందజేసిన టీడీపీ నేతలు

విశాఖపట్టణం, (చైతన్యరథం): సింహాచలం చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు మృతి చెందిన విషయం విధితమే. అందులో ఇద్దరు చంద్రంపాలెంకి చెందిన భార్య భర్తలు సాఫ్ట్వేర్ ఉద్యోగులు మృతి చెందారు. మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి ప్రభుత్వం 25 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్ గ్రేసియా ప్రకటించింది. విశాఖ జాయింట్ కలెక్టర్ మాయూర్ అశోక్, భీమిలి ఎమ్మెల్యే గంటా తనయుడు గంటా రవితేజ పిళ్ళా ఉమా మహేష్, శైలజ చిత్రపటాలకి ఆదివారం నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేసియా చెక్కులను అందచేశారు.



# మైసూరు దత్తపీఠం తరహాలో బొమ్మేపర్తి ఆశ్రమాభివృద్ధి

## గణపతి సచ్చిదానందను కోరిన ఎమ్మెల్యే దగ్గుపాటి

జయలక్ష్మీపురం, (చైతన్యరథం): మైసూరు దత్త పీఠం తరహాలో బొమ్మేపర్తిలో ఉన్న ఆశ్రమాన్ని కూడా అభివృద్ధి చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిని కోరారు. రాప్తాడు మండలం బొమ్మేపర్తిలోని జయలక్ష్మిపురం వద్ద శ్రీ గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభ ట్రస్ట్‌లో నిర్వహించిన శ్రీ జయలక్ష్మి మాత జయంతి ఉత్సవం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట, నరహరి వేద విద్యా నిలయం, శ్రీ జయలక్ష్మి మాత వైద్యశాల, అన్నపూర్ణ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. గణపతి సచ్చిదానంద స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. మైసూర్ లోని దత్త ఆశ్రమాన్ని తాను సందర్శించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆధ్యాత్మికం మరోవైపు ఆహ్లాదంతో కూడిన మైసూర్ దత్త ఆశ్రమం తరహాలోనే బొమ్మేపర్తిలో కూడా ఆశ్రమాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం స్వామి వారు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలను ఆశీర్వదించారు








# మృతుల కుటుంబాలకు టీడీపీ సభ్యత్వ పరిహారం అందజేత

## కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ఆదోని, చైతన్యరథం): నియోజకవర్గంలో ఆదోని టీడీపీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడును ఆదివారం కుప్పకల్ గ్రామస్తులు కలిశారు. గత నెలల క్రితం పాండవగల్ దగ్గర ఇద్దరు భార్యాభర్తలు పూజారి ఈరన్న, పూజారి ఆదిలక్ష్మి రోడ్డు యాక్సిడెంట్లో మరణించారు, వారికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్నందున, ఆదోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మీనాక్షినాయుడు వాళ్ళ సభ్యత్వానికి సంబంధించిన వివరాలు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లి, వాళ్లకు ప్రమాద బీమా కింద ఒక్కొక్కరికీ 5లక్షల రూపాయలు, ఇద్దరికీ కలిపి అక్షరాలా 10లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది. సహాయాసాకారాలు అందించిన మీనాక్షి నాయుడుకు ఆ గ్రామంలోని పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# కేడీసీసీ చైర్మన్‌కు ఆత్మీయుల సత్కారం

## బద్వేల్ రైతుల్లో ఆనందం

బద్వేల్, (చైతన్యరథం): ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఎన్నికైన సందర్భంగా ప్రముఖ రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్స్ ఆత్మీయ మిత్రులు, స్నేహితులు, అధికారులు ఘనంగా శుభాకాంక్షలు తెలుపుతూ బొకేలు ఇచ్చి శాలువాలతో బెంగళూరు మంచూరు కార్యాలయంలోఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన మిత్రులు మాట్లాడుతూ మా మిత్రుడు మంచూరు సూర్యనారాయణ రెడ్డి మరెన్నో అధికార బాధ్యతలు వహించాలని ఆ భగవంతున్ని ఆశిస్తున్నామని శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి డీసీసీ బ్యాంక్ చైర్మన్ గా నన్ను ఎన్నుకోవడం నాపై నమ్మకాన్ని ఉంచి ఈ బాధ్యతలు అప్పజెప్పడం మరింత బాధ్యతగా భావిస్తున్నానని మునుముందు రైతుల యొక్క సంక్షేమం అభివృద్ధికి పాటుపడతానని ఈ అవకాశం ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలపడం జరిగింది. ప్రముఖ రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్స్ అట్లూరు మండల సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఎంపివి శంకర్, ఎన్ గిరి, అట్లూరు మండల క్రియాశీల నాయకులు ఆరవ శ్రీనివాసులు రెడ్డి, రమేష్ రెడ్డి తదితర కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.





# అభివృద్ధిని అటకెక్కించిన వైసీపీ

## పురపాలక మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ విమర్శ

అనంతపురం, (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం వ్యక్తులపై అక్రమకేసులు బనాయించటంపై పెట్టిన శ్రద్ధతో పదో వొంతు ద్రుష్టి కూడా విద్యాలయాలపై పెట్టలేదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఐదేళ్ల పాటు సాగిన జగన్ సర్కార్ అస్తవ్యస్థ పాలనతో అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారైందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో మూతపడ్డ వీఆర్ హైస్కూల్ ని ఆధునీకరించి నిరుపేదవిద్యార్థులకు ప్రవేశం కల్పిస్తామన్నారు. ఆదివారం సాయంత్రం మంత్రి నారాయణ వి ఆర్ సి పాఠశాల పునర్నిర్మాణపనులను కమిషనర్ నందన్ తో కలిసి పరిశీలించారు. అన్ని తరగతి గదులను పరిశీలించి తగు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల ఆటపాటలకు అనుకూలంగా గ్రౌండ్ లో ఉన్నటువంటి పాత శిధిలమైన భవనాలను తొలగించి మైదానాన్ని నిర్మించాలని ఆదేశించామన్నారు. నెల్లూరు నగర నడిబొడ్డులో మూడు షిఫ్టుల్లో 8 వేలకు పైగా విద్యార్థులు చదువుకున్న ప్రతిష్టాత్మక కాలేజీని గత ప్రభుత్వ నిర్వాహకులు నిర్వీర్యం చేశారన్నారు. గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా పాఠశాల ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నగరంలోని పేదలు, నిరుపేదలకు ఉన్నత స్థాయి విద్యను అందిస్తామన్నారు. ఎన్ సీ సీ కంపెనీ ఆధ్వర్యంలో పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అన్ని పనులు అనుకున్న విధంగా పూర్తిచేసి వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభించే నాటికి పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. మొదటి సంవత్సరంలో వేయి మంది పేదలకు అడ్మిషన్స్ కల్పిస్తామని, ఉచిత బస్సు, భోజన వసతితో పాటు సాయంకాలం ఆటపాటల అనంతరం స్నాక్స్ అందించి వారి ఇళ్ల వద్ద దించుతామన్నారు.



# తిరుపతిలో ఈదురుగాలుల బీభత్సం

## విరిగిన చెట్లు, వాలిన కరెంటు స్తంభాలు , తెగిపోయిన తీగలు

తిరుపతి, (చైతన్యరథం): తిరుపతి నగరంలో శ్రీ తాతయ్య గుంట గంగమ్మ దేవాలయ్యు రోడ్డు, కాపువీధి లేఔట్ లో, డిఆర్ మహల్, కర్నాల వీధి దొడ్డాపురం వీధి తదితర ప్రాంతాలలో వర్షాలు గాలికి భారీ వృక్షాలు రోడ్లపైన పడిపోవడంతో ప్రజలు ఇబ్బందులుపడ్డారు. వెంటనే వాటిని తొలగించే కార్యక్రమం నగరపాలక సంస్థ కమిషనర్ మరియు వారి స్టాఫ్ విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి రోడ్లకు అడ్డంగా పడ్డ చెట్లను తొలగించడం, విద్యుత్ వైర్లు పోల్స్ డ్యామేజ్ జరిగిన వాటి అన్నిటిని కూడా పునరుద్దించే కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. ప్రజలకు ఇబ్బంది జరిగిన ఈ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ జి నరసింహ యాదవ్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ తదితరులు పర్యటించి వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ పునరుద్ధరణ చెట్లని అక్కడున్న అడ్డంగా పడి ఉన్న చెట్లని అప్పటికప్పుడు తొలగించే కార్యక్రమాల్ని దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది అదేవిధంగా డివిజన్ నెంబర్ 25 లో కర్నాల వీధి రైల్వే గేటు పక్కన గల ఒక మహావృక్షం నేలకొరిగిన ప్రాంతాన్ని అక్కటి కార్పొరేటర్ నరసింహాచారి పర్యవేక్షణలో తొలగించి వెంటనే ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. 12వ డివిజన్ కార్పొరేటర్ ఎస్కే బాబు డి.ఆర్ మహల్ వద్ద పడిపోయిన చెట్లను పరివేక్షించి వెంటనే కూడా తొలగించే కార్యక్రమం దగ్గర నుండి పర్యవేక్షించారు. ఈ సంఘటనలపై యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ ప్రజలందరూ కూడా గంగ జాతర వస్తున్న సందర్భంగా అందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది అదేవిధంగా తాతాయగుంట గంగమ్మ దేవాలయం రోడ్డులో ఆటో ఆటో డ్రైవర్ కు చిన్నపాటి గాయాలు అవడం జరిగింది వెంటనే ప్రాథమిక చికిత్స చేయడం జరిగింది అలాగే ఒక కారు ఒక ఆటో ఒక జీపు రెండో బైక్లు రెండు షాపులు దెబ్బతిన్నాయి, వారిని ఏవిధంగా ఆదుకోవాలని రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో మాజీ కౌన్సిలర్ ఈతమాకుల హేమంత్ కుమార్ నాగ ప్రతాప్ దొడ్డ రెడ్డి రామకృష్ణారెడ్డి ప్రకాశ్ రెడ్డి సుదాకర్ రెడ్డి సుధాకర్ బాబు, సుబ్రమణ్యం,శరవన్, రామారావు తదితరులు పాల్గొన్నారు





# ప్రధాని మోదీ చెప్పిన గ్రహణం వైసీపీనే

## - ఎమ్మెల్యే గళ్ళా మాధవి, జగన్ మెప్పుకోసం ప్రాకులాడుతున్న అంబటి రాంబాబు

గుంటూరు, (చైతన్యరథం): అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన గ్రహణం వైసీపీనే అని, అది ఇంకా ఆంధ్ర ప్రజలను వదలలేదని, జగన్ రెడ్డి కో రూపంలో పట్టి పీడిస్తుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజలు పార్టీ నేతల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పర్యటనకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి భారీగా జన సమీకరణ చేసి విజయవంతం చేయటానికి కృషి చేసిన నేతలు ప్రజలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి ఇక తిరుగు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలతో స్పష్టమైనది అన్నారు.



కనీవిని ఎరుగని రీతిలో అమరావతి పునః ప్రారంభం సభ విజయవంతం చేసి, ఆంధ్రులు తమ ఆకాంక్షను బలంగా చాటి చెప్పారని, దీనిని చూసి వైసిపి నేతల వెన్నుల్లో వణుకు పుట్టి ఇష్టానుసారం మీడియా ముందు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్తెనపల్లి మాజీ శాసనసభ్యులు అంబటి రాంబాబును ఇంచార్జ్ పదవి నుండి తొలగించిన నాటి నుండి భయం పట్టుకుందని, వైసీపీలో తన మనుగడ కోసం, జగన్మోహన్ రెడ్డి మెప్పు కోసం అంబటి రాంబాబు ప్రాకులాడుతున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఎద్దేవా చేశారు. గడిచిన 5ఏళ్ల కాలంలో అమరావతిని స్మశానం అని, రైతులను పెయిడ్ ఆర్టిస్టులు అని, అక్రమ కేసులు బనాయించి, మహిళల పట్ల కర్కశంగా వ్యవహరించిన విషయం ప్రజలు ఎవరు మర్చిపోలేదన్నారు. అమరావతి సభకు జగన్ రెడ్డిని ఆహ్వానించినా కూడా రాకుండా ఉండటం ప్రజలను అవమానించటమేనన్నారు. దీనిని కప్పిపుచ్చుకోవడానికి అంబటి రాంబాబు వంటి నేతలు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే ప్రాంతాల్లో అలజడి సృష్టించాలన్న లక్ష్యంతో పైపులు వంటివి తగబెట్టటం, నేడు శిలాఫలకాలు ధ్వంసం చేయడం వెనుక కుట్ర దాగి ఉందని, దీనికి బాధ్యులైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు. వైసిపి నేతలు ఎన్ని కుట్రలు చేసిన అమరావతిలో ఒక్క ఇటుక రాయిని కూడా కదిలించలేరని, మీ తీరు మార్చుకోకపోతే వైసిపి నేతల ఇళ్లు, కార్యాలయాలు ప్రజలే ముట్టడిస్తారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు.

# రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వ సహకారం

## గత వైసీపీ హయాంలో కుదేలైన బిల్డర్లు

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్

గుంటూరు, (చైతన్యరథం): అమరావతితో పాటు గుంటూరు నగర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యంగా, భవన నిర్మాణాలకు సింగిల్ విండో విధానంలో అనుమతులు ప్రభుత్వం అందిస్తున్నట్లు గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్ అన్నారు. శాలిని మెడ్ సిటీ బ్రోచర్ ను గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్, జనచైతన్య ప్రాపర్టీస్ చైర్మన్ మాదాల చైతన్య, శాలిని డేవలపర్స్ యాజమాన్యం యల్ తమస్ నాయుడు,కె మధు జి శ్రీనివాస్ కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఆదివారం కాకాని రోడ్డులోని కాళికా అమ్మవారి గుడి ఎదురు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమనికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ మాట్లాడుతూ శాలిని మెడ్ సిటీ లో అన్ని వసతులతో ఈ వెంచర్ రూపుదిద్దుకుంటుందన్నారు. అభివృద్ధిలో ఎలాంటి రాజీ పడకుండా కస్టమర్ల అభిమానాన్ని చేరుకున్న శాలిని మెడ్ సిటీ డెవలపర్స్ అని ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ పేర్కొన్నారు. అనంతరం జన చైతన్య ప్రాపర్టీస్ అధినేత మాదాల చైతన్య మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని వెంచర్లను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.కస్టమర్ల నమ్మకమే తమకు పెట్టుబడుని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తమ వెంచర్లు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీలేమాన్ ఖాన్, మహబూబ్ ఖాన్ నగరంలోని ప్రముఖ బిల్డర్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, డాక్టర్లు పాల్గొన్నారు.




# దివ్యాంగులకు అండగా వీపీఆర్ ట్రస్ట్

## - దివ్యాంగులకు ట్రై సైకిళ్ల అందజేసిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వందలాదిమంది దివ్యాంగులను ఆదుకుంటున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు ఆదివారం నెల్లూరులోని ఆయన నివాసంలో మరో ముగ్గురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందచేశారు. నడవలేక అవస్థలు పడే ప్రతి ఒక్క దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందచేయడం విపిఆర్ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. అనంతసాగరం మండలం ముస్తాపురం, పాతాళ్ళపల్లి గ్రామాలకు చెందిన నందిమండలం వెంకట సుబ్బరాజు, లక్ష్మిదేవి, కాకాణి సంజీవయ్యలు నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని వీపిఆర్ నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి చేతుల మీదుగా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళు అందుకున్నారు. ట్రై సైకిళ్ళు అందుకున్న దివ్యాంగులు ఎంపి వేమిరెడ్డి గారి దాతృత్వం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, బిజువేముల ఓబుల్ రెడ్డి కిషోర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# పెనుకొండలో చలివేంద్రం

## ప్రారంభించిన మంత్రి సవిత భర్త వేంకటేశ్వరరావు

పెనుకొండ, (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం, పెనుకొండ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో వేసవి కాలం ఎండలు విపరీతంగా ఉన్న దృష్ట్యా ప్రయాణికులకు, బాటసారులకు దాహం తీర్చాలని ఉద్దేశంతో పెనుకొండ ఎమ్మెల్యే, రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్, చేనేత జౌళి శాఖా మంత్రి సవిత ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవ మంత్రి సవిత ఆదేశాల మేరకు ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు, మునిమడుగు వెంకటరాముడు, టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మండల కన్వీనర్ సిద్దయ్య, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, సర్పంచి శ్రీనివాసులు, మాజీ సర్పంచి అశ్వర్థప్ప, టైలర్ ఆంజనేయులు, పాలడుగు చంద్ర, త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, సాయి ప్రసాద్, రామలింగ, మావటూర్ గోపాల్, రేపటి సుబ్రహ్మణ్యం, రామకృష్ణారెడ్డి, అస్లాం, ఈశ్వరయ్య, వేణు, చంద్రకాంతమ్మ, షిఫారం చంద్ర, నారాయణ నాయక్, పులుగూర శ్రీనివాసులు, కురబ నంజుండ, షమీ, బిజెపి రామకృష్ణ, హనుమంతు, జనసేన శ్రీదేవి, కృష్ణమూర్తి, బండా నూర్, కటికర ఖన్నా, మాధవరెడ్డి, ఈ.రాము, నారాయణ, బోయ సోము, గోపి కృష్ణ, చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధిని చూసి ఓర్వలేక మళ్లీ వైసీపీ ఆగడాలు

## అమరావతిలో శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో, అమరావతిలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక విద్రోహ శక్తులు తాళ్లాయిపాలెం వద్ద పైపులైన్లను, ఐకానిక్ బిల్డింగ్ వద్ద ఉన్న శిలాఫలకాన్ని ధ్వంసం చేశాయని, పోలీసులు వెంటనే వారిని అరెస్టు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, రాష్ట్ర డీజీపీకి పంపిన లేఖలో విజ్ఞప్తి చేశారు. అమరావతిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమరావతిలో జగన్ పాలనలో ప్రజా వేదిక నుండి మొదలైన విధ్వంసం ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన విద్రోహశక్తుల ఆగడాలు ఇప్పటికీ ఆగక ఇంకా మితిమీరిపోతున్నాయని ఆయన విమర్శించారు. అమరావతి పునర్నిర్మాణాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ కూటమి ప్రభుత్వం వచ్చాక అమరావతి ప్రాంతమంతా ప్రశాంత వాతావరణంలో ఉందని, వైసిపి నేతలు కొందరు ఇలాంటి అలజడులు సృష్టించడము ఇప్పటికైనా మానుకోవాలనికి ఆయన కోరారు. అమరావతిలో శాంతి భద్రతకు విఘాతం కలిగించే విద్రోహశక్తులపై పోలీసులు నిఘా వేసి వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమరావతి లో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసిపి ఓర్వలేక అమరావతి రాజధానిపై అంబటి రాంబాబు వంటి వారు కొందరు విష ప్రచారానికి శ్రీకారం చుట్టారని ఆయన విమర్శించారు. అమరావతిలో 54 వేల కోట్లతో ప్రధాని ప్రారంభించిన అభివృద్ధి పనులను చూసి వైసిపి నేతలు విషం కక్కుతున్నారని ఆయన విమర్శించారు. జగన్ కు రైతుల పట్ల ఎప్పుడు చిత్తశుద్ధి లేదన్నారు జగన్ పాలనల్లో రైతులకు చెల్లించాల్సిన 1.674 కోట్ల బత్తాయిలను తమ కూటమి ప్రభుత్వం చెల్లించిందని ఆయన గుర్తు చేశారు. అమరావతిలో రైతులపై జగన్ అక్రమ కేసులు పెట్టి వేధించలేదా? అని ఆయన ప్రశ్నించారు. అమరావతిలో కృష్ణాయ పాలెంలో అన్యాయంగా దళిత రైతులపై ఎస్సీలతోనే ఎస్సీ రైతులపై అక్రమ కేసులు పెట్టించి దళిత రైతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపిన జగన్ నేడు రైతులకు అన్యాయం జరుగుతుందని మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టితోనే అమరావతి రాజధానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా అభివృద్ధి చేస్తున్నారని. అమరావతిలో అభివృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రగతిపై ప్రధాని వ్యాఖ్యలు ప్రజలకు ఎంతో నమ్మకాన్ని కలిగించిందన్నారు దేశానికే అమరావతి రోల్ మెడల్ అని ప్రధాని నరేంద్ర మోడీ కొనిఆడటం కారణమన్నారు. జగన్ పాలనల్లో ఏపీకి రాజధాని లేకుండా చేశాడని ఆయన విమర్శించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు అవుతుందని అమరావతిని మరొక హైటెక్ సిటీగా ముఖ్యమంత్రి చంద్రబాబు తయారు చేయడం పట్ల రాష్ట్ర ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.

# కనిగిరి రిజర్వాయర్ నుంచి రెండో పంటకు నీరు విడుదల

### పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా వుండాలి

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం, (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో రైతులు సుభిక్షంగా వున్నారన్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ సందర్భంగా కోవూరు నియోజకవర్గ రైతాంగ నారుమళ్ల అవసరాల కోసం ఆమె కనిగిరి



రిజర్వాయర్ క్రస్ట్ గేట్లుఎత్తి ఈస్ట్రన్ ఛానల్, సదరన్ ఛానళ్లకు నీళ్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కనిగిరి రిజర్వాయర్ నుంచి నీటి విడుదల సందర్భముగా వరుణుడు కరుణించి వర్షం పడడం శుభ సూచకమన్నారు. గత సంవత్సరం కోవూరు నియోజకవర్గ రైతులు అధిక దిగుబడులు సాధించడం సంతోషంగా వుందన్నారు. గిట్టుబాటు ధరతో పాటు గతమెన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన 24 గంటలలోనే హమాలీ చార్జీలతో సహా రైతుల ఖాతాలలో జమ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన 11 నెలల వ్యవధిలో కనిగిరి రిజర్వాయర్ నుంచి రెండు సార్లు నీళ్లు విడుదల చేయడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. కనిగిరి రిజర్వాయర్ లో ప్రస్తుతం 2. 7 టీఎంసీల నీళ్లు వున్నాయని రెండో పంటకు ఎటువంటి యిబ్బంది రాదని అన్నారు. ఇరిగేషన్ అధికారులు, సాగునీటి సంఘ అధ్యక్షులు పరస్పర సమన్వయంతో చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు కృషి చేయలన్నారు. నీటి వృధాని అరికట్టి నీళ్లు పొదుపుగా వాడుకోవాలని రైతులకు సూచించారు. దేవుడు అనుగ్రహంతో పంటలు బాగా పండి కోవూరు నియోజకవర్గ రైతులు సుభిక్షంగా వుండాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఇరిగేషన్ ఎ ఇ మరియు డి ఇ లు ఎన్ వెంకట ప్రసాద్, వై పెంచలయ్య, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, లలితమ్మతాళ్ల వైష్ణవి, చీర్ల ప్రసాద్, పలువురు నీటి సంఘ అధ్యక్షులు డైరెక్టర్లతో పాటు టీడీపీ నాయకులు బత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్య, శివయ్య నాయుడు, యర్రంరెడ్డి గోవర్ధనరెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, సూరా శ్రీనివాసులు రెడ్డి ఏటూరి శివరామక్రిష్ణా రెడ్డి, మోర్ల మురళి, పటేల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కందుకూరులో టీడీపీ చలివేంద్రం

### ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, (చైతన్యరథం): వేసవికాలం దృష్ట్యా ప్రజల కోసం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పామూరు రోడ్ ఎన్టీఆర్ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆదివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజల కోసం పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేయాలని పట్టణ పార్టీ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు. చలివేంద్రం ప్రారంభించిన తర్వాత ఏర్పాటు చేసిన మజ్జిగను ఎమ్మెల్యే చేతుల మీదుగా దాహార్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర అత్తంటి శ్రీహరి నాయుడు, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్, చీదెళ్ల వేణు, పున్నం వీరాస్వామి, మేడ మల్లికార్జున, ఉన్నం కొండలరావు, పీలా శ్రీను, ముప్పవరపు వేణు అత్తింటి శివకృష్ణ ు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# జోరుగా టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

### పర్యవేక్షించిన నేతలు ధర్మవరం సుబ్బారావు, డాక్టర్ గణేశ్ కుమార్

నెల్లూరు, (చైతన్యరథం): టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, 47 డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ జోరుగా సాగుతోంది. 64వ బూత్ ఇంచార్జ్ కంచి కృష్ణ సభ్యత ఐడీ కార్డులను డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ , ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్, కల్వకుంట సుధా, నీలకంఠం మునికృష్ణ మహిళా టీం కవిత, అలేఖ్య, షేక్ ఫిరోజ్ బెల్లంకొండ తులసి, రత్నమ్మ, సుహాసిని, బూడిదవాకం హరీష్, ప్రియాంకలతో కలిసి 50 52, 55, 56, 63, 64 బూతులలో గడపగడపకు టీడీపీ సభ్యత ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం గణేష్ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి కృషిచేసే ఏకైక పార్టీ తెలుగుదేశమని అన్నారు. వందరూపాయల సభ్వత్వ తీసుకున్నవారికి రూ.5 లక్షల ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్య వైద్యం కోసం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. పిల్లల చదువుకి ఆర్థిక సాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు వంటి ప్రయోజనాలు కలుగుతాయి. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు. ఇటువంటి పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మంత్రి పొంగూరు నారాయణ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. టిడిపి సభ్యత నమోదులో కూడా నారాయణ నాయకత్వంలో నెల్లూరు సిటీ నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం పది కోట్ల రూపాయలు నిధి కూడా ఏర్పాటు చేశారన్నారు.



# ప్రజల ఆరోగ్య పరిరక్షణకే తొలి ప్రాధాన్యత

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం): ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందివ్వాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలో మాగుంట లేఅవుట్‌లోని తన కార్యాలయంలో ఆమె కోవూరు నియోజకవర్గ పరిధిలో 6 గురికి 6 లక్షల 46 వేల 553 వందల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 11 నెలలు వ్యవధిలో 153 మంది అనారోగ్య బాధితులకు 2 కోట్ల12 లక్షల 73 వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిదేనన్నారు. అనారోగ్యాల బారిన పడి కష్టాలలో వున్న కుటుంబాలకు సీఎం ఆర్ఎఫ్ ఆర్థిక సహాయం కొండంత అండగా నిలుస్తుందన్నారు. సీఎం ఆర్ఎఫ్ నిధుల ద్వారా వేలాది కుటుంబాలను ఆదుకుంటూ మానవత్వం చాటుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆమె కొనియాడారు. సీఎం ఆర్ఎఫ్ పథకం ద్వారా నిరుపేదలకు ఆర్థిక భరోసా అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కోవూరు ప్రజానీకం తరుపున ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇంత మల్లారెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, మోర్ల మురళి తదితరులు పాల్గొన్నారు.



# పాపాల ఫలితం.. కాకాణికి తప్పని అజ్ఞాతవాసం!

### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

పొదలకూరు, (చైతన్యరథం): తప్పులు చేయడం, పారిపోవడం మాజీ మంత్రి కాకాణికి అలవాటేనని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా రాజకీయ చరిత్రలో అలాంటి వ్యక్తిని చూడలేదన్నారు. పొదలకూరులో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. కాకాణి చిక్కడు, దొరకడులా ఎక్కడున్నాడో తెలియదన్నారు. హైదరాబాద్‌లో కూర్చుని తొడలు కొట్టి తీరా పోలీసులు వెళితే మాయమైపోయాడన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆచూకీ చెప్పిన వారికి కరోనా ప్యాలెస్‌ను బహుమతిగా ఇస్తామని కూడా ప్రకటించామన్నారు. ఆరేడు పోలీసు బృందాలు దేశమంతా గాలిస్తున్నా కనిపించడం లేదన్నారు. ఇటీవలే తన తండ్రి వర్ధంతి కార్యక్రమం ఉందని హైకోర్టులో పిటీషన్ వేశాడన్నారు. మంత్రిగా పనిచేసిన ఆయన ప్రస్తుతం వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ధైర్యం ఉంటే బయటకు రావాలని డిమాండ్ చేశారు. అవినీతి, అక్రమాలు, దోపిడీ చేయడమే కాదు, తల్లిదండ్రులంటే కూడా గౌరవం లేదన్నారు. జిల్లాలో ఎన్నో రాజకీయ కుటుంబాలు ఉన్నాయని, అందరం రాజకీయంగానే పోరాడుకున్నామని వివరించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిలా దుర్మార్గమైన భాష మాట్లాడిన రాజకీయ నాయకుడు జిల్లా చరిత్రలోనే లేడన్నారు. అవకాశం ఉన్నప్పుడు పది మందికి సాయం చేయాలనే ఆలోచన ఉండాలి కానీ క్వార్ట్జ్, గ్రావెల్, ఇసుక దోపిడీ చేస్తామంటే భగవంతుడు అన్నీ చూస్తాడని, తప్పులు చేసిన వారు అనుభవించక తప్పదని పేర్కొన్నారు.



# పుట్టిన ఊరుని, కన్నతల్లిని మరువకూడదు

**వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లే**

**శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు తీసుకోవడం సంతోషంగా ఉంది**

**నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**బొమ్మేపర్తి ఆశ్రమం వద్ద మౌలిక వసతులకు నిధులు ఇవ్వాలని మంత్రి పయ్యావులను కోరిన సునీత**

జయలక్ష్మీపురం, (చైతన్యరథం): పుట్టిన ఊరుని, కన్నతల్లిని ఎవరూ మరవకూడదని.. వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలంలోని జయలక్ష్మీపురం వద్ద శ్రీ గణపతి సచ్చిదానంద జ్ఞానబోధ సభ ట్రస్ట్ లో నిర్వహించిన శ్రీ జయలక్ష్మి మాత జయంతి ఉత్సవం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి సచ్చిదానంద స్వామి తో పాటు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఇతర ప్రజాప్రతినిధులు ఆధ్యాత్మికవేత్తలు పాల్గొన్నారు. శ్రీ నరహరితీర్థ వేద విద్యా నిలయం, శ్రీ జయలక్ష్మీ మాత వైద్యశాల, అన్నపూర్ణ మందిరం నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో ఈ ఆశ్రమం ఉండటం ఎంతో గర్వకారణం అన్నారు. బొమ్మేపర్తిని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి శ్రీ సచ్చిదానంద స్వామి అన్నారు. ఈ ఆశ్రమానికి గతంలో చాలాసార్లు వచ్చామని.. అయితే తొలిసారి స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి తన తల్లి పేరుతో ఆశ్రమం నెలకొల్పి.. ఆ మాతృమూర్తికి ఇస్తున్న గౌరవం ఎంతో గొప్పదన్నారు. గతంలో స్వామివారు నిర్వహించిన ఉచిత సామూహిక వివాహాల కార్యక్రమానికి కూడా తాను హాజరైనట్టు గుర్తు చేసుకున్నారు. ఈ ఆశ్రమం వద్ద కొన్ని అభివృద్ధి పనులు మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని.. ఇందుకోసం నిధులు ఇవ్వాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ని ఎమ్మెల్యే సునీత కోరారు.



## టీడీపీ కార్యకర్తకు సంక్షేమనిధి అందజేత

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి**

మహానంది, ( మండలం ఆర్.ఎస్ గాజులపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మన్యం నాగరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ.5 లక్షల బీమా డబ్బునుశ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అందజేశారు.



## కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

**టీడీపీ కార్యకర్త కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె**

నల్లమాడ, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి అకస్మాత్తుగా మృతి చెందిన టీడీపీ కార్యకర్త భానుజా, మౌలాలి కుటుంబాలను ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. నల్లమాడలో టీడీపీ కార్యకర్త భానూజ, మౌలాలి మృతి చెందారనే సమాచారాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె హుటాహుటిన నల్లమాడకు విచ్చేసి బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బానుజ, మౌలాలి భౌతికకాయానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని మృతురాలు బానుజా భర్త నభి రసూల్‌ను ఓదార్చారు. మృతుడు మౌలాలి భార్య రమీజాను వారి కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఓదార్చి వారికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా చివరి శ్వాస ఉన్నంత వరకు పనిచేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ మండల టీడీపీ కన్వీనర్ మైలే శివశంకర్, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.











## కడపలో ఊపందుకున్న తెలుగుదేశం పార్టీ మహానాడు ఏర్పాట్లు

కడప, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఈ నెల 27, 28, 29 వ తేదీల్లో కడప కేంద్రంగా జరుగుతున్న విషయం విదితమే. మహానాడు కార్యక్రమానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం గ్రామం సమీపంలో జరిగిన కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు కడప జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీబీ, డోజర్లతో స్థలం చదును కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





# లోయలో పడ్డ ఆర్మీ వాహనం

## ముగ్గురు జవాన్లు మృతి

శ్రీనగర్: జమ్మూ కాశ్మీర్‌లోని రాంభన్ జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్మీ జవానులతో వెళ్తున్న వాహనం లోయలో పడింది. ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు అక్కడికక్కడే మృతిచెందారు. పలువురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న ఆర్మీ అధికారులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలిం చారు. దాదాపు 700 అడుగుల లోయలో ఈ ఆర్మీ వాహనం పడిపోయింది. జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుందని ఆర్మీ ఉన్నతా ధికారులు వెల్లడించారు. ఇక ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఈ సహాయక చర్యల్లో ఆర్మీ అధికారులు, కాశ్మీర్ పోలీసులు, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌తో పాటు స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆర్డినెన్స్ కంపెనీల్లో ఉద్యోగుల

# లీవులు రద్దు

న్యూఢిల్లీ: హహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో భారత్‌లో రక్షణ సంబంధిత వస్తువులను ఉత్పత్తి చేసే కంపెనీలు అప్రమత్త మయ్యాయి. నిరంతరాయ ఉత్పత్తి, సన్నద్ధతకు తగిన చర్యలు చేపడుతున్నాయి. తమ ఉద్యోగుల దీర్ఘకాల సెలవులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నాయి.

**లాంగ్ లీవ్స్ రద్దు**

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లాలో ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఖమరియా (ఓఎఫ్‌కే) తమ అధికారులు, ఉద్యోగులకు రెండు రోజులకు మించి సెలవులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. ఉత్పత్తి టార్గెట్ల దృష్ట్యా లాంగ్ లీవ్స్ రద్దు చేస్తున్నట్టు పేర్కొంది. భారత సాయుధ బలగాలకు ఆయుధ సామగ్రిని సరఫరా చేసే అతిపెద్ద యూనిట్లలో ఇది ఒక టి. ఇందులో 4,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఉత్పత్తి లక్ష్యాల దృష్ట్యా తాము తీసుకున్న ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వచ్చినట్టు ఓఎఫ్‌కే పీఆర్ఓ అవినాష్ శంకర్ ధ్రువీకరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో, ఏప్రిల్‌లో తాము ఇంకా టార్గెట్ రీచ్ కాలేద ని, ఇందుకు అవసరమైన సిబ్బంది, పర్యవేక్షణల దృష్ట్యా సెలవులను రద్దు చేయాలని హెడ్ క్వార్టర్స్ నుంచి ఆదేశాలు వచ్చినట్టు చెప్పారు.

**మహారాష్ట్రలోనూ..**

జబల్‌పూర్ తరువాత మహారాష్ట్రలోని చంద్రపూర్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ కూడా ఇదే తరహా ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగుల లీవులు తక్షణం రద్దు చేశామని, సాధ్యమై నంత త్వరగా ఉగ్యోగులు విధుల్లోకి చేరాలని చీఫ్ జనరల్ మేనేజర్ ఒక ఉత్తర్వులో పేర్కొన్నారు. మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అదేశాల మేర కు సెలవులు రద్దు చేశామని, తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని తెలిపారు. జాతీయ భద్రత, ఆపరేషనల్ అర్జెన్సీ దృష్ట్యా ఈ ఆదేశాలు జారీ చేశామని, వీటిని తూ.చ. తప్పకుండా పాటించాల్సి ఉంటుందని, లేని పక్షంలో దీనిని తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు.

# భారత్ సైనిక సమాచారం

# పాక్‌కు చేరవేత.. ఇద్దరి అరెస్ట్

న్యూఢిల్లీ: జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో 26 మంది మర ణించారు. దీంతో భారత్, పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాంటి వేళ భారత్ సైన్యానికి సంబంధించిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని దాయాది దేశం పాకిస్థాన్‌కు అందించిన నేపథ్యంలో ఇద్దరు వ్యక్తులను అమృత్‌సర్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు.

అమృత్‌సర్‌లోని కంటోన్మెంట్ ఏరియాతో పాటు ఎయిర్ బేస్‌కు సంబంధించిన పలు చిత్రాలను సైతం వీరు పాకిస్థానీ అధికారులకు అందజేసి నట్లు తమ విచారణలో వెల్లడైందని పోలీస్ ఉన్నతాధికారులు ఆదివారం తెలిపారు. నిందితులు ఇద్దరి పేర్లు పాలక్ షేర్ మషిహ్, సురజ్ మహిష్ అని వెల్లడిం చారు. అయితే అమృత్‌సర్ సెంట్రల్ జైల్లో ఉన్న హర్‌ప్రీత్ సింగ్ అలియాస్ పిట్టూ, హ్యాపీ సూచనల మేరకు వారు ఈ సమాచారాన్ని పక్క దేశపు నిఘా అధికారులకు అందజేసి నట్లు తమ ప్రాథమిక విచారణలో వీరిద్దరు వెల్లడించారన్నారు.

జాతీయ భద్రతకు హాని కలిగించే విధంగా హై సెక్యూరిటీ విజువల్స్‌తోపాటు పలు కీలక వివరాలను శత్రు దేశపు నిఘా వర్గాలకు అందించినట్లు ఈ విచారణలో తెలిపారన్నారు. అధికా రిక రహస్యాల చట్టం కింద వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు. పహల్గాం దాడి అనంతరం భారత్, పాకిస్థాన్ సరిహ ద్దుల భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అలాగే నిఘాను సైతం పటిష్టం చేశారు. ఆ క్రమంలో ఈ ఇద్దరిని భద్రతా దళాలు అదుపులోకి తీసుకు న్నాయి. అనంతరం వారిని పోలీసులకు అప్పగించారు.

# ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ




న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతా వరణం నెలకొంది. ఆ క్రమంలో భారత్ ఏ క్షణమైన తమ దేశంపై దాడికి దిగు తోందం టూ పాకిస్థాన్‌లో ఓ విధమైన ఆందోళన వ్యక్తమవుతోంది. అలాంటి వేళ త్రివిధ దళాల లోని ఇద్దరు అధిపతులతో ప్రధాని మోదీ వరుసగా సమావేశమయ్యారు. ఆదివారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ ఏయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీతి సింగ్‌తో సమావేశమ య్యారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కీలక సమావేశం జరుగుతుండడం ప్రాధాన్యత సంతరించుకోంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌ను భారత్ అష్టదిగ్బంధనం చేస్తోంది. విడతల వారీగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో పాక్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. అయితే భారత్ ఎప్పుడు దాడి చేస్తోందనని పాకిస్థాన్ వణుకుతోంది. మరోవైపు భారత్ చర్యలపై ప్రధాని మోదీ వరుసగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఎయిర్ చీఫ్ మార్షల్ ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇక శనివారం నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠితో ప్రధాని మోదీ సమావశమైన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో అరేబియా సముద్రంలోని సరిహద్దులతోపాటు పలు కీలక అంశాలపై ఆయనతో ప్రధాని మోదీ చర్చించినట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి సందర్భంగా 26 మంది మరణించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ఉందనేందుకు బలమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. వాటిని ప్రపంచం ముందు ఉంచింది. అంతేకాకుండా.. పాకిస్థా న్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలు తీసుకొంది. అలాగే బారత్‌కు వ్యతిరేకంగా పాక్ సైతం వివిధ నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి. ఇక పాకిస్థాన్ అయితే.. భారత్ ఏ క్షణమైనా తమ దేశంపై దాడి చేస్తుందనే భయాందోళనతో ఉంది. అలాంటి సందర్భాల్లో ప్రధాని మోదీ ఉన్నతాధికా రులతో వరుసగా సమావేశాలు కావడం.. దాయాది దేశం పాక్‌ను కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది.

# బగలిహార్ డ్యామ్ నుంచి నీటిని నిలిపివేసిన భారత్



న్యూఢిల్లీ: సరిహద్దు టెర్రరిజంపై ఉక్కుపాదం మోపిన భారత్ పొరుగుదేశమైన పాక్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ ఇటీవల తీసుకున్న నిర్ణయం పాక్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇందులో భాగంగానే చెనాబ్ నదిపై ఉన్న బగలిహార్ డ్యామ్ నుంచి నీటి ప్రవాహాన్ని భారత్ నిలిపివేసింది. జీలం నదిపై నిర్మించిన కిషన్ గంగ డ్యామ్ నుంచి కూడా ఇదే తరహాలో నీటిని నిలిపివేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకున్న కిరాతక చర్యలో పాక్ ప్రమేయానికి ఆధారాలను నిర్ధారించిన భారత్ ఇందుకు ప్రతిగా దశబ్దాల క్రితం నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. 1960లో అంతర్జాతీయ అభివృద్ధి పునర్నిర్మాణ బ్యాంకు అయిన ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాక్ మధ్య కుదిరిన నీటి పంపిణీ ఒప్పందమే ఈ సింధు నదీ జలాల ఒప్పందం. దీనిపై అప్పటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాక్ ప్రధాని అయూబ్ ఖాన్ సంతకాలు చేశారు. ఇరు వైరి దేశాల మధ్య శాంతియుత సహకారానికి అరుదైన ఉదాహరణగా ఇది నిలిచింది. 1965, 1971, 1999లో భారత్-పాక్ మధ్య యుద్ధాలు జరిగినా ఈ ఒప్పందం తట్టుకుని నిలిచింది. కానీ ఇప్పుడు ఆ ఒప్పందం నిరవధికంగా రద్దయింది. కాగా, సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ద్వారా పాకిస్థాన్‌కు నీటి సరఫరాను ఆప ానికి భారతదేశం ధైర్యం చేస్తే అది పూర్తి స్థాయి యుద్ధానికి సిద్ధం కావాల్సి ఉంటుందని పాక్ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోంది. భారతదేశంపై అణ్వాయుధాలతో దాడి చేసి ప్రతీకారం తీర్చుకుంటామని పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసి హెచ్చరించారు. అయితే పహల్గాం ఉగ్రదాడులకు పాల్పడ్డవారని, వారి వెనుక ఉన్న వారిని వేటాడి పట్టుకుం టామని భారత్ హెచ్చరించడంతో పాటు ఇందుకు అవసరమైన లక్ష్యాలు, తేదీ, సమయం నిర్దారించుకునేందుకు సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చింది.

# రష్యా నుంచి అత్యాధునిక క్షిపణులు

## *దిగుమతి చేసుకున్న భారత ఆర్మీ*



పాక్‌తో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో భారత్ తాజా రష్యా నుంచి ఇగ్లా-ఎస్ క్షిపణులను దిగుమతి చేసుకుంది. అత్యవసర సందర్భాల్లో ఆయుధ సేకరణగా ఆర్మీ ఈ స్వల్పశ్రేణి క్షిపణులను దిగుమతి చేసుకుంది. వీటితో భారత గగనతల రక్షణ వ్యవస్థ మరింత పటిష్ఠం కానుంది. ఆర్మీకి చెందిన గగనతల రక్షణ వ్యూహాలకు ఈ క్షిపణులు కీలకమని రక్షణరంగ నిపుణులు చెబుతున్నారు. కొన్ని వారాల క్రితం వీటిని దిగుమతి చేసుకున్న ఈ క్షిపణులను ఇప్పటికే సరిహద్దు వద్దకు తరలిస్తున్నారు. మొత్తం రూ.260 కోట్ల విలువైన క్షిపణులను ఆర్మీ దిగుమతి చేసుకుంది. వీటిని పశ్చిమ సెక్టర్‌లో మోహరిస్తున్నారు. ఫైటర్ విమానాలు, హెలికా ప్టర్లు, డ్రోన్ల నుంచి ఈ క్షిపణులు రక్షణ కల్పిస్తాయని డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. భారత్ వద్ద ఇప్పటికే ఉన్న ఇగ్లా క్షిపణుల అత్యాధిక వర్షెన్ ఇగ్లా-ఎస్. తాజా వర్షన్ మిసైళ్లను దిగుమతి చేసుకోవడంతో పాటు మునుపటి మిసైళ్లను భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో తాజాపరిచింది. ప్రస్తుతం భారత్‌కు గగనతల రక్షణ కోసం ఇలాంటి మిసైళ్ల అవసరం ఉందని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. వీటితో పాటు. డ్రోన్లను గుర్తించి, నాశనం చేయగలిగే ఆయుధాల అవసరం కూడా ఉందని తెలిపాయి. పాక్ ఆర్మీకి చెందిన యూఏవీలతో పశ్చిమ సెక్టర్‌లో ముప్పు ఉన్న నేపథ్యంలో గగనతల రక్షణ వ్యవస్థల అవసరం పెరిగిందని వెల్లడించాయి. శత్రుదేశ డ్రోన్లు, యూఏవీలను నిర్వీర్యం చేసేందుకు భారత్ ఇప్పటికే స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్ అండ్ ఇండర్‌డిక్షన్ వ్యవస్థను వినియోగిస్తోంది. ఈ వ్యవస్థలో 8 కిలోమీటర్ల పరిధిలోని డ్రోన్లను గుర్తించడం, పని చేయ కుండా చేయడం, పక్కదారి పట్టించడం లేదా నేరుగా దాడితో నిర్వీర్యం చేయొచ్చు. శత్రుదేశ డ్రోన్లపై నేరుగా లేజర్ కిరణాలు ప్రసరింపచేసి ధ్వంసం చేసే వ్యవస్థ కూడా ఇందులో అందుబాటులో ఉంది. భారీ డ్రోన్లు, క్రూయిజ్ మిసైళ్లు, విమానాలను నేరుగా నిర్వీర్యం చేయగలిగే ఆయుధాలను కూడా డీఆర్‌డీఓ అభివృద్ధి చేసింది. శత్రు డ్రోన్లను గుర్తించేందుకు సులువుగా ఎక్కడికైనా తరలించగలిగే స్వల్ప శ్రేణి రాడార్ వ్యవస్థ అభివృద్ధి చేసేందుకు కూడా ఆర్మీ ప్రయత్నిస్తోంది.

# తనకంటే రెండేళ్లు పెద్దదైన అమ్మాయితో ప్రేమ

## యువకుడి కిడ్నాప్..హత్య

కర్నాటక: తనకంటే వయసులో పెద్దదైన యువతిని ప్రేమించిన ఓ యువకుడి జీవితం అర్థాంతరంగా ముగిసిపోయింది. యువతి కుటుంబసభ్యులు అతడ్ని కిడ్నాప్ చేసి మరీ హత్య చేశారు. ఈ సంఘటన కర్ణాటకలోని బెంగళూరు రూరల్ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు, మృతుడి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు.. బెంగళూరు రూరల్ జిల్లా, దేవణహళ్లి తాలూకాలోని ఓ గ్రామానికి చెందిన ప్రీతమ్ అనే యువకుడు డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. అతడికి కొన్నేళ్ళ క్రితం ఎంబీబీఎస్ చదువుతున్న ఓ యువతితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఆ యువతి అతడికంటే రెండు సంవత్సరాలు పెద్ద. అయినా ఇద్దరూ ప్రేమించుకున్నారు. వీరి ప్రేమ విషయం యువతి కుటుంబసభ్యులకు తెలిసింది. ప్రీతమ్‌కు వార్నింగ్ ఇచ్చారు. తమ కూతురి జోలికి రావద్దని అన్నారు. అయినా అతడు వారి మాటల్ని లెక్కచెయ్యలేదు. ఈ నేపథ్యంలోనే యువతి కుటుంసభ్యులు దారుణమైన నిర్ణయం తీసుకున్నారు. ప్రీతమ్ హత్యకు ప్లాన్ చేశారు. శుక్రవారం రాత్రి ప్రీతమ్‌ను ప్లాన్ ప్రకారం కిడ్నాప్ చేశారు. అనంతరం హత్య చేశారు. యువతి పిన్ని కొడుకు శ్రీకాంత్, అతడి స్నేహితులు కలిసి ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనపై యువతి తండ్రి మాట్లాడుతూ నా కూతురు చిత్రదుర్గలో ఎంబీబీఎస్ చదువుతోంది. నా కూతురు ప్రేమించకుంటే చనిపోతానని అతడు లేఖ రాసి బెదిరించాడు. గత కొద్దిరోజుల నుంచి పల్లవి చాలా డబ్బులు అడుగుతూ ఉంది. నేను ఓ రోజు నా కూతురి ఫోన్ చెక్ చేశాను. ప్రీతమ్‌కు చాలా డబ్బులు పంపింది. నేను నా కూతుర్ని నిలదీశాను. పల్లవి ఫొటో అతడి దగ్గర ఉం దంట. ఆ ఫొటో చూపించి బెదిరింపులకు పాల్పడుతున్నాడట. నేను ఆమెను తిట్టి బుద్ధి చెప్పాను. తన సిమ్ తీసి పడేశాను. అయినా ప్రీతమ్ వదల్లేదు. చిత్రదుర్గ వెళ్లి వేధింపులకు పాల్పడ్డాడు. ఈ విషయం నా భార్య చెల్లెలి కొడుకుకు తెలిసింది. కోపం తో అతడే ఈ హత్య చేశాడు' అని అన్నాడు. ఇక, ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పాక్ నేతలకు వరుస పెట్టి షాక్‌లు ఇస్తున్న ఇండియా

## ఇమ్రాన్‌ఖాన్, బిలావల్ భుట్టో 'ఎక్స్' ఖాతాల బ్లాక్



పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్, మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో 'ఎక్స్' ఖాతాలను భారతదేశంలో బ్లాక్ చేశారు. రెచ్చగొట్టేలా ఇష్టారీతిన మాట్లాడిన పాకి స్తాన్ సమాచార, ప్రసార శాఖా మంత్రి అతుల్లా తరార్ ఎక్స్ ఖాతాను కూడా నిషే ధించారు. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ రానున్న 24 నుంచి 36 గంటల్లోగా తమ దేశంపై సైనిక దాడికి దిగుతుందని..ఇస్లామాబాద్‌కు విశ్వసనీయ నిఘా సమాచారం ఉందని రెండు రోజుల క్రితం తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. భారతదేశంలో ఇమ్రాన్‌ఖాన్, బిలావల్ భుట్టో ఖాతాలు నిలిపేసినట్లు మెసేజ్ ఉన్న స్క్రీన్ షాట్లు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. పాకిస్థాన్ రాజకీయ నాయకుల ఎక్స్ ఖాతా ప్రొఫైల్ చిత్రం, కవర్ చిత్రం ఖాళీగా ఉండటాన్ని చూడవచ్చు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. ఈ దాడిలో, నిషేధిత పాకిస్థానీ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' ఉగ్రవాదులు అమాయక పౌరులపై కాల్పులు జరిపి 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఆ తరువాత అనేక మంది పాకిస్థాన్ రాజకీయ నాయకుల 'X' ఖాతాలు నిషేధించబడ్డాయి. ఇదే కాకుండా, హనియా అమీర్, మహిరా ఖాన్ సహా అనేక మంది పాకిస్థానీ నటుల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను కూడా భారతదేశం బ్లాక్ చేసింది.

# యుద్ధం వస్తే ఇంగ్లండ్ పారిపోతానన్న పాక్ ఎంపీ

ఇస్లామాబాద్: పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా భారత్ యుద్ధానికి దిగవచ్చనే భయాందోళన పాక్ ప్రజల్లో ముఖ్యంగా అక్కడి రాజకీయ నేతల్లో కనిపిస్తోంది. పాలక పక్ష నేతలు మాత్రం భారత్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, దురాక్రమణకు దిగితే 'అణు' ముప్పు తప్పదని, పూర్తి స్థాయి యుద్ధానికి వెనుకాడమని చెబుతున్నా పరిస్థితి అందుకు భిన్నంగా ఉందనే కథనాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే యుద్ధ భీతితో పలువురు సైనికి సిబ్బంది రాజీనామాలతో తిరుగుటపా కడుతుంటే, నాలుగు రోజులకు సరిపడే మందుగుండు సామాగ్రి మాత్రమే పాక్ వద్ద ఉందని, తీవ్రమైన మందుగుండు కొరత ఉందనే ప్రచారమూ బలంగా జరుగుతోంది. వీటిని బలపరచే విధంగా మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ పార్టీకి చెందిన పాక్ ఎంపీ షేర్ అఫ్జల్ ఖాన్ మరవత్ తన "ఎగ్జిట్ ప్లాన్" చెప్పి ఆశ్చర్యపరిచారు. ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రిక్-ఇ ఇన్సాఫ్ (పీటీఐ)కు లీగల్ అడ్వయిజర్‌గా, పార్టీ ప్రతినిధిగా కూడా అఫ్జల్ ఖాన్ ఉన్నారు. యుద్ధం అంటూ మొదలైతే ఆయుధం పట్టి కదనరంగంలోకి వెళ్తారా అని ఒక పాత్రికేయుడు అఫ్జల్ ఖాన్‌ను ప్రశ్నించినప్పుడు, యుద్ధం అంటూ వస్తే నేను ఇంగ్లాడ్‌కు వెళ్లిపోతానం టూ ఆయన సమాధానమిచ్చారు.

**మంత్రులు కూడా విమానాలు బుక్ చేసుకున్నారు..**

కాగా, యుద్ధం వస్తే ఇంగ్లాండ్ పారిపో తానంటూ పాక్ ఎంపీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ వెంటనే స్పందించింది. పాక్ ఆర్మీని ప్రజలు కానీ, నాయకులు కానీ విశ్వసించ డం లేదని, ముఖ్యంగా భారత్‌తో ఉద్రిక్తతలు పెరిగినప్పుడు పాక్ ఆర్మీని విశ్వసించే వారే అక్కడ కరవయ్యారని బీజేపీ ప్రతినిధి ప్రదీప్ బండారీ మీడి యాతో మాట్లాడుతూ చెప్పారు. పాకిస్థాన్ మంత్రులు ఇప్పటికే తమ కుటుం బసభ్యులతో ఇంగ్లాండ్ తదితర దేశాలకు వెళ్లిపోయేందుకు విమానం టిక్కెట్లు బుక్ చేసుకున్నారని తెలిపారు. "భారతదేశ రక్షణ సామర్థ్యంతో తలపడలేమ నే విషయంలో పాక్‌లో ఏకాభిప్రాయం ఉంది.



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పాకిస్థాన్‌కు భారత్ గట్టి జవాబివ్వనుందనే అభిప్రాయం పాక్ ప్రజలతో పాటు ప్రపంచ దేశాల్లోనూ ఉంది" అని ప్రదీప్ బండారీ తెలిపారు.

# మిస్సైల్ అటాక్..ఎయిర్ ఇండియా ఫ్లైట్ మళ్లింపు




ఇజ్రాయెల్‌కు చెందిన ప్రధాన విమానాశ్రయం టెల్ అవీవ్‌కు దగ్గర్లో క్షిపణి దాడి తర్వాత ఇజ్రాయెల్‌కు వెళ్లే ఎయిర్ ఇండియా విమానం అబుదాబికి మళ్లించారు. ఇజ్రాయెల్ నగరంలోని బెన్ గురియన్ విమానాశ్రయం సమీపంలో క్షిపణి దాడి జరిగిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. ఢిల్లీ నుండి టెల్ అవీవ్‌కు వెళ్లాల్సిన ఈ ఎయిర్ ఇండియా విమానం అకస్మాత్తుగా ఆదివారం అబుదాబికి మళ్లించారు. అంతేకాదు, ఢిల్లీ – టెల్ అవీవ్ మధ్య విమాన సర్వీసుల్ని మే 6 వరకు నిలిపివేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. కాగా, ఎయిర్ ఇండియా విమానం AI139 టెల్ అవీవ్‌లో ల్యాండ్ కావడానికి గంటలోపే క్షిపణి దాడి జరగడం విశేషం. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ Flightradar24.comలోని సమాచారం ప్రకారం, విమానం అబుదాబికి మళ్లించే సమయంలో ఫ్లైట్ జోర్డాన్ గగనతలంలో ఉంది. ఎయిర్ ఇండియా సమాచారం ప్రకారం ఎయిర్ ఇండియా విమానం అబుదాబిలో సాధారణంగా ల్యాండ్ అయిందని, త్వరలో ఢిల్లీకి తిరిగి వస్తుందని తెలిపింది. ఈ ఉదయం బెన్ గురియన్ విమానాశ్ర యంలో జరిగిన ఘటన తర్వాత ఢిల్లీ నుండి టెల్ అవీవ్‌కు 4 మే 2025న బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం AI139ని అబుదాబికి మళ్లించారు. విమానం సాధారణంగా అబుదాబిలో ల్యాండ్ అయింది. త్వరలో ఢిల్లీకి తిరిగి వస్తుంది" అని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. ఢిల్లీ – టెల్ అవీవ్ మధ్య విమానాన్ని మే 6 వరకు నిలిపివేస్తున్నట్లు కూడా ప్రకటించింది. "మా కస్టమర్లు, సిబ్బంది భద్రత దృష్ట్యా టెల్ అవీవ్‌కు విమాన సర్వీసులు ఇప్పటి నుంచి 2025 మే 6 వరకు నిలిపివేయబడతాయి. క్షేత్రస్థాయిలో ఉన్న మా సిబ్బంది కస్టమర్లకు సహాయం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో వారికి సహాయం అందిస్తున్నారు" అని ఎయిరిండియా ప్రతినిధి చెప్పారు. ఇలా ఉండగా, ఈ ఉదయం యెమెన్ నుంచి క్షిపణిని ప్రయోగించిన తర్వాత ఇజ్రాయెల్ దేశంలోని ప్రధాన విమానాశ్రయమైన టెల్ అవీవ్‌కు విమాన రాకపోకలు పాక్షికంగా మూసివేయబడ్డాయని ఇజ్రాయెల్ పోలీసులు తెలిపారు. కాగా, క్షిపణిని ప్రయోగించిన తర్వాత విమానాశ్రయం సమీపంలో నుండి పొగ దూసుకురావడం కనిపించింది.

ప్రయా ణీకులు కేకలు వేయడం.. భయకంపితులు కావడం అక్కడ కనిపించింది. మిస్సైల్ అటాక్ కారణంగా టెల్ అవీవ్ టెర్మినల్ 3 పార్కింగ్ స్థలం సమీపంలో పది మీటర్ల మేర పెద్ద గుంత ఏర్పడిందని విమానాశ్రయ అధికారులు చెప్పారు. దాడి కారణంగా నలుగు రు ఇజ్రాయెల్ పారామెడిక్ సర్వీస్ సిబ్బంది గాయపడ్డారు. పాలస్తీనియన్లకు సంఘీభా వంగా ఇజ్రాయెల్‌పై దాడి చేస్తున్న హౌతీ తిరుగుబాటుదారులు విమానాశ్రయం లో హైపర్‌సోనిక్ బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించారని అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. విమానాశ్రయ దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ప్రతిజ్ఞ చేశారు: "ఎవరైతే మాకు హాని చేస్తారో, మేము వారికి ఏడు రెట్లు హాని చేస్తాము." అని ఆయన అన్నారు.

# పచ్చళ్లపైనా ట్రంప్ సుంకం

- భారత్ నుంచి తెప్పించుకునే ఆహారోత్పత్తులపై నిఘా
- పన్ను కట్టకపోతే భారీ జరిమానాలు
- ఇంతకాలం సుంకాలు లేకుండానే.. ఇకపై పన్నుపోటు
- అమెరికాకు బంధువులు తీసుకొచ్చే వాటిపైనా ఆంక్షలు!
- ఆందోళనలో భారతీయులు.. వాట్సాప్ గ్రూపుల్లో చర్చ



డబ్బు వసూలు చేసే ఏ చిన్న అవకాశాన్ని, మార్గాన్ని కూడా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వదిలిపెట్టటం లేదు. ఆఖరికి, భారత్ నుంచి పచ్చళ్లు వంటి వాటిని తెచ్చుకుంటే వాటి మీద కూడా సుంకాలు విధించటానికి సన్నద్ధమవుతున్నారు. ఇండియా నుంచి ఎవరైనా స్నేహితులో, బంధువులో అమెరికా వస్తుంటే ఫలానా వస్తువులు కొని తీసుకురావాల్సిందిగా అమెరికాలో ఉన్న భారతీయులు పురమాయిస్తుంటారు. వ్యక్తిగత స్థాయిలో ఈ విధంగా తెప్పించుకునే ఉత్పత్తుల మీద అమెరికా ప్రభుత్వానికి సుంకాలు చెల్లించడం వంటిదేమీ ఇప్పటి వరకూ లేదు. దశాబ్దాలుగా ఇలాగే నడుస్తోంది. కానీ, ట్రంప్ 2.0లో అన్నీ తారుమారవుతున్నాయి. ఇలాంటి చిన్న చిన్న వ్యవహారాలపై కూడా అమెరికా ప్రభుత్వం తాజాగా దృష్టి సారిస్తోంది. వ్యక్తుల ద్వారా, సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా తెప్పించుకునే ఉత్పత్తుల మీద ఇక మీదట నిఘా పెట్టనున్నారు. వీటి మీద కూడా సుంకం వసూలు చేసి ఖజానా నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సుంకం చెల్లించకపోతే, భారీ జరిమానాలు విధించి ఇలాంటి మార్గాలను పూర్తిగా కట్టడి చేయాలని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. భారత్‌లో మాదిరిగానే అమెరికాలో కూడా.. సోషల్ మీడియా హ్యాండిల్స్‌నే వ్యాపార వేదికలుగా మార్చుకుని అనేకమంది విక్రయాలు జరుపుతున్నారు. వీరిలో పలువురు తెలుగువాళ్లు, ఇతర రాష్ట్రాలకు చెందినవారు న్నారు. ఇండియా నుంచి వివిధ ఉత్పత్తులను కొరియర్ ద్వారా తెప్పించుకొని.. సోషల్ మీడియాలో ఆర్డర్లు తీసుకొని కొనుగోలుదార్లకు కొరియర్ ద్వారా పంపిస్తున్నారు. వీరు సాధారణంగా పన్నులు చెల్లించడం అంటూ ఉండదు. ఇంకొందరు యాప్‌ల ద్వారా కూడా ఈ తరహా వ్యాపారాలు చేస్తున్నారు. భారత్ నుంచి ఏమైనా ఉత్పత్తు లను, వస్తువులను తెప్పించుకోవాలనుకున్న వాళ్లు ఈ యాప్‌లలో రిజిస్టర్ చేసుకుం టారు. యాప్ నిర్వాహకులు ఇండియాలో వాటిని కొనుగోలు చేసి కొరియర్ ద్వారా తెప్పించి అందజేస్తారు. ఈ తరహా వ్యాపారంలో కూడా యూఎస్ ప్రభుత్వానికి పన్ను చెల్లించడం జరగదు. వీరందరి మీద ఇప్పుడు ట్రంప్ సర్కారు నజర్ పడింది. విక్ర యించే వారితో పాటు కొనుగోలుదార్ల మీద కూడా సుంకాలు విధించాలని భావి స్తున్నారు. దీంట్లో భాగంగా, భారత్‌లోని రిటైలర్ల నుంచి అమెరికాలో ఉన్న వ్యక్తులు తెప్పించుకుంటున్న షిప్మెంట్లను అధికార వర్గాలు నిశితంగా గమనిస్తున్నాయి. ఈ మేరకు పలువురికి భారీ జరిమానాలు, న్యాయపరమైన చర్యలకు సంబంధించి నోటీసులు పంపుతున్నాయి. ఇదంతా చిరువ్యాపారాలు చేస్తున్న వారికి సంబంధించి కాగా, వ్యక్తిగతస్థాయిలో బంధుమిత్రులు అమెరికాకు వస్తుంటే వారి ద్వారా పచ్చళ్లు, తినుబండారాలు, దుస్తులు, బంగారు నగలు వంటివి తెప్పించుకుంటే ఏమిటి పరిస్థితి అన్నదీ ఇప్పుడు చర్చనీయాంశమైంది.

# పన్ను మినహాయింపు హెూదా తొలగిస్తా

## హార్వర్డ్ యూనివర్సిటీకి ట్రంప్ తాజా హెచ్చరిక

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హార్వర్డ్ వర్సిటీపై దాడిని తీవ్రతరం చేశారు. ఆ యూనివర్సిటీ పన్ను మినహాయింపు హెూదాను తొలగిస్తానని తాజాగా హెచ్చరించారు. ఆ వర్సిటీకి ఇదే తగిన మూల్యం అంటూ శుక్రవారం ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. ఇప్పటికే యూనివర్సిటీల వ్యవహారాల్లో ట్రంప్ జోక్యాన్ని ఈశాన్య అమెరికాలోని ఎనిమిది ప్రఖ్యాత యూనివర్సిటీలకు చెందిన 'ఐవీ లీగ్ స్కూల్' ఖండించింది. ఐవీ లీగ్ స్కూల్స్‌కు పన్ను రహిత స్థితిని మార్చేస్తానని ట్రంప్ ప్రకటించిన కొన్ని వారాల తర్వాత తాజా హెచ్చరిక వెలువడటం గమనార్హం. ట్రంప్ తాజా ప్రకటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. క్యాంపస్ విధానాల్లో సంస్కరణలు చేపట్టేందుకు హార్వర్డ్ యూనివర్సిటీ నిరాకరించడమే ట్రంప్ ఆగ్రహానికి కారణం. కాగా, పన్ను మినహాయింపు హెూదా తొలగించడం సుదీర్ఘ ప్రక్రియ అని, ఇప్పట్లో సాధ్యం కాదని నిపుణులు చెబుతున్నారు. కోర్టుల్లో అవరోధాలను దాటుకొని వెళ్లే సరికి సంవత్సరాలు పడుతుందని అంటున్నారు.

### లక్నో పరాజయాల పరంపర..

# 37 పరుగుల తేడాతో పంజాబ్ విజయం



ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఆ జట్టు ఓటమిపాలైంది. పంజాబ్ కింగ్స్‌తో ఆదివారం ధర్మశాల వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన లక్నో 37 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ పరాజయంతో లక్నో సూపర్ జెయింట్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. మరోవైపు పంజాబ్ కింగ్స్ ఈ గెలుపుతో పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచి ప్లే ఆఫ్స్‌కు మరింత చేరువైంది.

స్వింగ్ కింగ్ అర్ష్‌దీప్ సింగ్(3/16) మూడు వికెట్లతో లక్నో పతనాన్ని శాసించాడు. అర్ష్‌దీప్ సింగ్ ధాటికి లక్నో.. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయి మూల్యం చెల్లించుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 236 పరుగులు చేసింది.

ప్రభ్‌సిమ్రాన్ సింగ్(48 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్స్‌లతో 91) తృటిలో శతకం చేజార్చుకోగా.. శ్రేయస్ అయ్యర్(25 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. చివర్లో శశాంక్ సింగ్(15 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 33) మెరుపులు మెరిపించాడు. లక్నో బౌలర్లలో ఆకాశ్ సింగ్(2/30), దిగ్వేష్ రతి(2/46) రెండేసి వికెట్లు తీయగా.. ప్రిన్స్ యాదవ్ ఓ వికెట్ పడగొట్టాడు.



అనంతరం లక్నో సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 199 పరుగులు మాత్రమే చేసింది. ఆయుష్ బదోని(40 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 74), అబ్దుల్ సమద్(24 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 45) పోరాడినా ఫలితం లేకపోయింది. అర్ష్‌దీప్ సింగ్ మూడు వికెట్లు తీయగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్ రెండు వికెట్లు తీసాడు. మార్కో జాన్సెన్, యుజ్వేంద్ర చాహల్ చెరో వికెట్ పడగొట్టారు.

ఈ గెలుపుతో 12 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత పంజాబ్.. ధర్మశాలలో విజయం సాధించింది. అంతేకాకుండా గత 11 ఏళ్లలో ఓ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ 15 పాయింట్స్ సాధించడం ఇదే తొలిసారి. మరో విజయం సాధిస్తే ఆ జట్టు ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు కానుంది. ఆ జట్టు ఇంకా మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇది శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీ వల్లే సాధ్యమైందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. మరోవైపు లక్నో 11 మ్యాచ్‌ల్లో 6 ఓడి ప్లే అవకాశాలను సంక్లిష్టంగా మార్చుకుంది. చివరి మూడు మ్యాచ్‌లకు మూడు గెలిస్తేనే ఆ జట్టు టోర్నీలో ముందడుగు వేయగలదు.

### మలుపు తిప్పిన హర్షిత్ రాణా..

# రాజస్థాన్‌పై కేకేఆర్ విజయం






ఐపీఎల్ 2025 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మరో విజయాన్నందుకుంది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో కేకేఆర్ అద్భుతం చేసింది. రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివారం ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన కేకేఆర్ ఒక్క పరుగు తేడాతో గెలుపొందింది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ తమకు అలవాటైన రీతిలోనే మరోసారి గెలుపు ముంగిట బోర్లా పడింది. ఆఖరి బంతికి 3 పరుగులు చేయలేక ఓటమికి తల వంచింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ ఓడినా.. శుభమ్ దూబే(14 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 25 నాటౌట్) పోరాటం ఆకట్టుకుంది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 206 పరుగులు చేసింది. ఆండ్రీ రస్సెల్(25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 57 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగగా.. అంగ్‌క్రిష్ రఘువంశీ(31 బంతుల్లో 5 ఫోర్లతో 44), రెహ్మానుల్లా గుర్బాజ్(25 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 35) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. చివర్లో రింకూ సింగ్(6 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 19 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, యధ్‌వీర్ సింగ్, మహీష్ తీక్షణ, రియాన్ పరాగ్ తలో వికెట్ తీసారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 205 పరుగులే చేసి ఓటమిపాలైంది. రియాన్ పరాగ్(45 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 95) ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. కీలక సమయంలో అతను ఔటవ్వడంతో గెలవాల్సిన మ్యాచ్‌లో మరోసారి రాజస్థాన్ రాయల్స్ ఓటమిపాలైంది. యశస్వి జైస్వాల్(34), షిమ్రాన్ హెట్‌మైర్(29) పర్వాలేదనిపించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. చివర్లో శుభమ్ దూబే పోరాడిన ఫలితం దక్కలేదు. కేకేఆర్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తీ, హర్షిత్ రాణా, మోయిన్ అలీ రెండేసి వికెట్లు తీయగా.. వైభవ్ అరోరా ఓ వికెట్ పడగొట్టాడు. అయితే వైభవ్ అరోరా వేసిన ఆఖరి ఓవర్‌లో హైడ్రామా చోటు చేసుకుంది. రాజస్థాన్ రాయల్స్ విజయానికి 6 బంతుల్లో 22 పరుగులు అవసరమవ్వగా.. ఇంపాక్ట్ ప్లేయర్ శుభమ్ దూబే వరుసగా 6, 4, 6 బాది మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చాడు. ఆఖరి బంతికి 3 పరుగులు అవసరమవ్వగా.. క్విక్ డబుల్ తీసే క్రమంలో ఆర్చర్ రనౌటయ్యాడు. దాంతో రాజస్థాన్ ఒక్క పరుగు తేడాతో గెలిచింది. సెంచరీ దిశగా సాగిన రియాన్ పరాగ్‌ను ఔట్ చేసి హర్షిత్ రాణా మ్యాచ్‌ను కేకేఆర్‌వైపు మలుపు తిప్పాడు.

## ముక్కోణపు సిరీస్‌లో భారత్ మహిళలు తొలి ఓటమి



శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు సిరీస్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు తొలి పరాజయాన్ని మూటగట్టుకుంది. శ్రీలంక జట్టు భారత జట్టును 3 వికెట్ల తేడాతో ఓడించి రెండో విజయాన్ని నమోదు చేసింది. కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లోశ్రీలంక జట్టు టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది. మొదట బ్యాటింగ్ చేసి భారత్ 9 వికెట్లకు 275 పరుగులు చేసింది. భారత జట్టు తరఫున రిచా ఘోష్ 48 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 58 పరుగులు చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్(30), ప్రతీకా రావల్(35), జెమీమా రోడ్రిగ్స్(37) పరుగులతో రాణించారు.

శ్రీలంక బౌలర్లలో సుగంధికా కుమారి, కెప్టెన్ చమరి ఆటపట్టు చెరో 3 వికెట్లు తీశారు. దీనికి సమాధానంగా శ్రీలంక 49.1 ఓవర్లలో 7 వికెట్లకు 278 పరుగులు చేసి లక్ష్యాన్ని చేరుకుంది. నీలాక్షి డి సిల్వా 56, హర్షిత సమరవిక్రమ 53 పరుగులతో రాణించారు. భారత ఆఫ్ స్పిన్నర్ 3 వికెట్లు పడగొట్టింది. వన్డేలలో శ్రీలంక రెండో అత్యధిక పరుగుల వేటను విజయవంతంగా చేసింది.

ఇప్పటివరకు ముక్కోణపు సిరీస్‌లో టీమిండియా ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఆ జట్టు గత 2 మ్యాచ్‌ల్లో గెలిచింది. ఈ సిరీస్‌లో భారత మహిళల జట్టు తొలి మ్యాచ్ లో శ్రీలంకను ఎదుర్కొంది. ఈ మ్యాచ్ లో భారత్ 9 వికెట్ల తేడాతో గెలిచింది. వర్షం కారణంగా ఈ మ్యాచ్ 39 ఓవర్లు ఆడారు. దీని తర్వాత టీమిండియా దక్షిణాఫ్రికాను 15 పరుగుల తేడాతో ఓడించింది. భారత్ తన చివరి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఈ మ్యాచ్ మే 7న కొలంబోలో జరుగుతుంది. ఈ సిరీస్ లోని చివరి మ్యాచ్ మే 11న జరుగుతుంది.




## ఎన్టీఆర్ సినిమాపై దర్శకుడు క్లారిటీ


సీనియర్ ఎన్టీఆర్ కెరీర్‌లో అడవి రాముడు స్పెషల్ ఫిల్మ్ గా నిలిచిపోతుంది. 1977లో విడుదలైన ఈ సినిమా అప్పట్లో ఘన విజయాన్ని సాధించింది. కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఇటు రాఘవేంద్రరావు కెరీర్ కి చాలా ప్లస్ అయింది. అయితే, తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో రాఘవేంద్రరావు ఈ సినిమా గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో మొదట హీరోగా శోభన్ బాబును అనుకున్నారు అని, కానీ ఆ తర్వాత సీనియర్ ఎన్టీఆర్ నటించారని, సోషల్ మీడియాలో రూమర్స్ వచ్చాయి.

ఈ రూమర్స్‌పై రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. 'మొదట కూడా ఎన్టీఆర్ నే అనుకున్నాం. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు అవాస్తవం. కాకపోతే, నేను లైన్‌గా అనుకున్న సమయంలో శోభన్ బాబు కూడా బాగుంటారు అని ఒక ఆప్షన్‌గా అనుకున్నాం. ఐతే, ప్రొడ్యూసర్ వచ్చి రామారావు గారితో సినిమా చేస్తున్నాం. దర్శకుడిగా మీ పేరు చెప్తే ఆయన వెంటనే ఓకే అన్నారు అని చెప్పారు. వెంటనే నా దగ్గర ఉన్న అడవి రాముడు లైన్ ను డెవలప్ చేశాం' అంటూ రాఘవేంద్రరావు తెలిపారు.

# నాని 'హిట్ 3'పై రామ్ చరణ్ ప్రశంసలు !



నాని హీరోగా శైలేష్ కొలను తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ హిట్ 3. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ రన్ కొనసాగిస్తుంది. తాజాగా ఈ చిత్రంపై రామ్‌చరణ్ ప్రశంసలు కురిపించారు. ఇంతకీ, చరణ్ ఏం కామెంట్స్ చేశారంటే.. 'హిట్ 3' గురించి అద్భుతమైన రివ్యూలు వింటున్నాను. వినూత్నమైన స్క్రిప్ట్‌లను ఎంచుకుంటూ విభిన్న జానర్స్‌లో బ్లాక్‌బస్టర్స్ అందుకుంటున్న మై డియర్ బ్రదర్ నానికి కంగ్రాట్స్. ఇలాంటి ఇంటెన్స్ చిత్రాన్ని రూపొందించిన దర్శకుడు శైలేశ్ కొలనుకు హ్యాట్సాఫ్' అంటూ చరణ్ పోస్ట్ చేయడం విశేషం. చరణ్ తన పోస్ట్ లో 'శ్రీనిధి శెట్టితోపాటు ఇతర చిత్రబృందానికి, నిర్మాతలకు అభినందనలు" అంటూ రాసుకొచ్చారు. మే 1న ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాకు మిక్కీ జే మేయర్ సంగీతం అందించాడు. ఈ సినిమాను దర్శకుడు శైలేష్ కొలను డైరెక్ట్ చేయగా వాల్ పోస్టర్ సినిమా బ్యానర్ ప్రొడ్యూస్ చేసింది. మొత్తమ్మీద ఈ సినిమా భారీ విజయాన్ని సాధించింది. ఇక ఈ సినిమాలో నాని పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్‌కు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు.




# ఎన్టీఆర్ 'వార్ 2'పై లేటెస్ట్ బజ్



మోస్ట్ వాంటెడ్ పాన్ ఇండియా మల్టీస్టారర్స్ లో 'ఎన్టీఆర్ – హృతిక్ రోషన్' కలయికలో రాబోతున్న 'వార్ 2' సినిమా కూడా ఒకటి. అయితే, ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి వార్త వచ్చినా నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ప్రస్తుతం టీమ్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను శరవేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. ఇందులోభాగంగా ఎన్టీఆర్ వచ్చే వారం నుంచి డబ్బింగ్ చెప్పనున్నాడని తెలుస్తోంది. అన్నట్టు తన పాత్రకు ఇతర భాషల్లో కూడా ఎన్టీఆరే డబ్బింగ్ చెప్పనున్నారు.

దర్శకుడు అయాన్ ముఖర్జీ, కేవలం 'ఎన్టీఆర్ – హృతిక్ రోషన్' ఫ్యాన్స్ కోసమే స్పెషల్ గా ఈ సినిమాను డిజైన్ చేశారట. పైగా ఎన్టీఆర్ – హృతిక్ రోషన్ కలయిక అనగానే ఆడియన్స్ లో కూడా భారీగా అంచనాలు పెరిగిపోయాయి. అన్నట్టు 'వార్ 2' కథ విషయానికి వస్తే.. హృతిక్ రోషన్ పాత్రకు దీటుగా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందట. పైగా 'వార్ 2' అనేది యాక్షన్ ఫిల్మ్. నిర్మాత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని బాలీవుడ్ దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు.



# ఆ బ్లాక్ బస్టర్స్ గుర్తు చేసుకున్న సమంత.!

మన టాలీవుడ్ లో ఉన్నటువంటి స్టార్ హీరోయిన్స్ లో సమంత కూడా ఒకరు. అయితే సమంత గత కొంత కాలం తెలుగు సినిమాకి గ్యాప్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సమంత నటించిన సినిమా కాకుండా తన నిర్మాణంలో తెరకెక్కించిన రీసెంట్ చిత్రంతో చాలా కాలం తర్వాత ఆమె తెలుగు ఆడియెన్స్ ని పలకరించేందుకు వస్తుంది. మరి ఆ చిత్రమే "శుభం".

యువ నటీనటులు హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపుడి తదితరులు నటించిన ఈ చిత్రాన్ని ప్రవీణ్ కాండ్రేగుల తెరకెక్కించారు. మరి ఈ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ విశాఖపట్నంలో గ్రాండ్ గా జరగగా అక్కడ సమంత కామెంట్స్ ఆసక్తిగా మారాయి. తనకి వైజాగ్ కి ఉన్న బంధం కోసం మాట్లాడుతూ తాను చేసిన సినిమాల్లో మజిలీ కోసం ముందు చెప్పి ఆ తర్వాత ఓ బేబీ అలాగే రంగస్థలం చిత్రాలు ఈవెంట్స్ ఇక్కడ నుంచే అయ్యాయి అని అన్నీ హిట్స్ అయ్యాయి. ఈసారి కూడా నాకు బ్లాక్ బస్టర్ ఇస్తారా అంటూ సమంత విశాఖ ప్రజలని అడిగిన కామెంట్స్ ఇపుడు వైరల్‌గా మారాయి.

# 'ఓదెల 2' ఓటిటి డేట్ లాక్ అయ్యిందా?



మిల్కీ బ్యూటీ తమన్నా నటించిన లేటెస్ట్ చిత్రం "ఓదెల 2" కోసం అందరికీ తెలిసిందే. తన రచ్చ దర్శకుడు సంపత్ నంది దర్శకత్వ పర్యవేక్షణలో దర్శకుడు అశోక్ తేజ తెరకెక్కించిన ఈ హారర్, డివోషనల్ చిత్రం థియేటర్స్ లో పర్వాలేదనిపించింది. అయితే రిలీజ్ కి ముందే సాలిడ్ బిజినెస్ ని చేసేసుకున్న ఈ చిత్రం ఫైనల్ గా ఓటిటి రిలీజ్ కి సిద్ధం అవుతున్నట్టుగా తెలుస్తుంది.

ఈ సినిమా హక్కులని అమెజాన్ ప్రైమ్ వీడియో వారు సొంతం చేసుకోగా అందులో ఈ సినిమా ఈ రానున్న మే 16న కానీ లేదా అంతకు ముందే అందుబాటులోకి వచ్చేసే ఛాన్స్ ఉన్నట్టుగా తెలుస్తుంది. సో దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందించగాడి మధు భారీ బడ్జెట్‌తో నిర్మాణం వహించారు.

# నితిన్ 'తమ్ముడు' రిలీజ్ డేట్ వచ్చేసింది.!

మన టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ హీరోగా సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ హీరోయిన్స్ గా వకీల్ సాబ్ దర్శకుడు వేణు శ్రీరామ్ తెరకెక్కించిన అవైటెడ్ చిత్రమే "తమ్ముడు". ఈ చిత్రం అనౌన్స్ చేసినపుడు మంచి బజ్ ని అందుకుంది కానీ రిలీజ్ ఎప్పుడు అనేది మాత్రం కొంచెం సస్పెన్స్ గానే మారుతూ వచ్చింది. ఇక ఇలా ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మేకర్స్ సాలిడ్ అప్డేట్ ఇచ్చేసారు. దీనితో తమ్ముడు చిత్రాన్ని ఈ జూలై 4న గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నట్టు సస్పెన్స్ కి తెర దించారు. అలాగే ఈ అనౌన్సమెంట్ పై ఇంట్రెస్టింగ్ ఫన్ వీడియోని దర్శకునిపై ప్లాన్ చేసి రిలీజ్ చేయడం ప్రమోషనల్ గా కూడా బాగుంది. సో నితిన్ అయితే ఈ జూలై 4న థియేటర్స్ లో పలకరించనున్నాడని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తుండగా దిల్ రాజు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

